
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం
28-03-2025
పేజీలు 8






# కూటమికి ఇక లాంఛనమే



(సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం)

గ్రేటర్ విశాఖ పీఠంపై కన్నేసిన కూటమి సర్కారు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగి స్కెచ్‌ను సక్సెస్ చేసుకుంటోంది. తగినంత బలాన్ని సమకూర్చుకోవడంలో కూటమి ఎమ్మెల్యేలు చక్రం తిప్పడంతో గ్రేటర్ పీఠం కూటమి వశం కావడం ఇక లాంఛనమే. తొలుత అనేక తర్జనభర్జనలు పడినా, చివరకు వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో మేయర్ సీటు తమ ఖాతాలో చేరడం ఖాయంగా మారింది. ప్రస్తుతం గ్రేటర్ విశాఖ కౌన్సిల్‌లో 97 మంది కార్పొరేటర్లు ఉండగా, 64 మంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి అనుకూలంగా సంతకాలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత బలాబలాలు చూస్తే కూటమికి 56 మంది, వైసీపీకి కు 39 మంది, సీపీఎంకు ఒకరు, సీపీఐకి ఒకరు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే.. మరో ఎనిమిది మంది కార్పొరేటర్ల మద్దతు ఎన్డీఏ పక్షాకలకు అవసరం ఉంటుంది. అయితే ఇటీవల 9 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరారు. అలాగే ఐదో వార్డు కార్పొరేటర్ ప్రియాంక కూడా ఓటింగ్ సమయంలో కూటమి వైపు మొగ్గు చూపే అవకాశం ఉందంటున్నారు. అలాగే కూటమికి అదనంగా ఇద్దరు ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ ఓటు కూడా కలసి వస్తుండటంతో 73 వరకు బలం సమకూరిందని విశ్లేషిస్తున్నారు. అయితే మరో కార్పొరేటర్ ఓటు కావాల్సి ఉండడంతో కూటమి వర్గాలు తమ పంథాలో చేసిన ప్రయత్నాలు ఫలించాయని విశ్వసనీయ సమాచారం. వైసీపీ తమ కార్పొరేటర్లను బెంగళూరు తరలించి శిబిరంలో కూర్చోబెట్టినా శిబిరంలోని ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు కూటమి పెద్దలకు టచ్‌లోకి వచ్చి మీకే మా మద్దతంటూ భరోసా ఇచ్చినట్లు విశ్వనీయ సమాచారం. దీంతో కొద్ది రోజులుగా తీవ్ర గందరగోళానికి గురైన కూటమి పార్టీల వర్గాలు ఇప్పుడు అవసరమైన మద్దతు కూడగట్టడంతో ధీమాగా ఉన్నారని తెలిసింది. కలెక్టర్ ఏ సమయంలో బలప్రదర్శనకు పిలుపునిచ్చానా సరే బలం నిరూపించుకుని పీఠాన్ని కైవశం చేసుకోగలమని ధీమాగా కూటమి ఉంది. ఎమ్మెల్యే లు పల్లా శ్రీనివాస రావు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్ (తరువాయి 2వ పేజీలో)

**కూటమి స్కెచ్ సక్సెస్..!**

**సమకూరిన సంపూర్ణ బలం ఒక్కరి మద్దతు కోసం పాట్లు**

**బెంగళూరు క్యాంపులోని ఇద్దరు కార్పొరేటర్ల మద్దతు కూడగట్టిన కూటమి**

# సంక్షేమమే లక్ష్యంగా ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక పథకాలు

- ప్రభుత్వ ఇఫ్తార్ విందులో కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- పాల్గొన్న సీపీ శంఖబ్రత బాగ్జి




**విశాఖపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్:** పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా, దాని వెనుక ఉన్న సందేశం సమాజంలోని ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమవుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు.గురువారం సాయంత్రం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి ?6 కోట్లు కేటాయించి, వివిధ సంక్షేమ పథకాలు మరియు సబ్సిడీలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి , అధిక ప్రాధాన్యత (తరువాయి 2వ పేజీలో)

# రూ.2వేల కోట్ల భూమిని 99 ఏళ్లకు ఎలా లీజుకిస్తారు?



- పారదర్శక విధానాలకు పాతరేస్తున్న కూటమి
- కారుచౌకగా 'లులూ'కు అత్యంత ఖరీదైన భూమి
- శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స ఆగ్రహం

**విశాఖపట్నం, మార్చి 27, మేజర్‌న్యూస్ :** విశాఖ బీచ్ సమీపంలో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా లులూ మాల్‌కు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చే సందర్భంలో పాటించాల్సిన నిబంధనలకు పాతర వేస్తూ, ఏకంగా 99 ఏళ్ళకు లీజుకు ఇచ్చేందుకు సిద్దపడటం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఏకంగా రూ.170 కోట్ల విలువైన రాయితీలను కూడా సదరు సంస్థకు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం తెగబడిరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... విశాఖలోని అత్యంత విలువైన సుమారు 13 ఎకరాల భూమిని లులూ మాల్ కు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ సంస్థకు ఏడాదికి ఎకరానికి రూ.50 లక్షలకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ భూమిలో లులూ సంస్థ సినిమా హాళు ్ల, రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్, ఇతర వాణిజ్య సముదాయాలను నిర్మిస్తుంది. వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు బీచ్ పక్కన ఉన్న భూమి ఎకరా వందల కోట్ల రూపాయల విలువైన (తరువాయి 2వ పేజీలో)

# వేసవిలో కోతల్లేని విద్యుత్





- విశాఖలో రూ. 18 కోట్లతో నూతన సబ్ స్టేషన్లు
- అర్బన్‌లో వేసవి డిమాండ్‌కు భారీ ప్రణాళికలు
- ఈపీడీసీఎల్ విశాఖ ఎస్ఈ శ్యాం బాబు

**విశాఖపట్నం, మార్చి 27, మేజర్‌న్యూస్ :** వచ్చే వేసవిని ముందే పసిగట్టిన ఈపీడీసీఎల్ అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. మండు టెండలకు విద్యుత్ డిమాండ్ ఒక్క సారిగా పెరిగిపోతే విద్యుత్ సరఫరా ట్రిప్ అయ్యే ప్రమాదం ఉంది. అందుకే అలాంటి పరిస్థితులను ముందుగానే చక్కదిద్దేందుకు (తరువాయి 2వ పేజీలో)

# కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేత



**అక్కయ్యపాలెం మార్చి 27 మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం బీజేపీ విశాఖపట్నం స్కిల్ డెవలప్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు పూర్తయిన సందర్భంగా శిక్షణ పొందిన వారికి బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ స్కిల్ డెవలప్ మెంట్ సెల్ కన్వీనర్ ఉగ్గిన శ్రీనివాసరావు, ఎస్కే డబ్ల్యూ ఎస్ ప్రెసిడెంట్ డా. గంట వెంకటేశ్వర రావు, లయన్స్ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ కిషోర్ గుప్తా, లయన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ అగర్వాల్, ఎం ఎం మహేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ జిల్లా ఐటి ఆ సెల్ కన్వీనర్ ప్రసాద రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు



**అక్కయ్యపాలెం మార్చి 27 మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గురువారం హుండీలు లెక్కింపు జరిగినది. హుండీల ద్వారా 2 నెలలకు గాను 6,81,853/- నగదు మరియు బంగారం - 140 గ్రాములు , 2 కేజి ల 25 గ్రాముల వెండి వచ్చినట్లుగా ఈవో కె. గాయత్రి తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి గా పి ఎస్ న్ మూర్తి , ఈ ఓ, భూ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం, అక్కాయపాలెం, పెదవాల్తేరు గ్రామ సేవ సంఘం అధ్యక్షులు తవిటిరెడ్డి , సెక్రటరీ మరడ శ్రీనివాస రెడ్డి , పోతం రెడ్డి, బాపి రెడ్డి , రామి రెడ్డి గారు, 3టౌన్ పోలీస్ వారు,శ్రీహరిసేవ సభ్యులు, రెవెన్యూ సిబ్బందిమరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కె. కోటపాడులో 17 కంపెనీలతో మెగా జాబ్ మేళా

**కె.కోటపాడు,మార్చి,27(మేజర్ న్యూస్):** ఎమ్మెల్యే, బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా కె.కోటపాడు అయ్యన్న డిగ్రీ కళాశాలలో సుమారు 17 కంపెనీలతో నిర్వహించనున్న "మెగా జాబ్ మేళా" ను నిరుద్యోగులు ఉపయోగించుకునేలా అందరం కృషి చేద్దామని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్ అన్నారు. ఇక్కడి టీడీపీ కార్యాలయంలో గురువారం తనను కలిసిన వారితో అయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9:00 గంటల నుండి అయ్యన్న కాలేజీలో నిర్వహించనున్న జాబ్ మేళాలో 10వ తరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, పి.జి.వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరాల వయస్సుగల యువతీ, యువకులు పాల్గొనేలా చూడాలన్నారు.ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను naipunyam.ap.gov.inవెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమ్ ,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో జాబ్ మేళా ఇంటర్వ్యూలు జరుగనున్న అయ్యన్న కాలేజీలో ప్రాంగణంనకు హాజరు కావాలని రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గోవిందరావు, శ్రీనివాసరావు రొంగలి మహేష్ తెలిపారు. జాబ్ మేళాకు సంబదించి మరిన్ని వివరాలకు 7981102224, 94947 91935 నెంబర్ల లో నైపుణ్యాభివృద్ధి సంస్థ వారిని సంప్రదించ వచ్చని మహేష్ తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# కూటమికి ఇక లాంఛనమే

ఎంపీ భరత్ లు చర్చించుకుని ఈ మేరకు పక్కా ప్లానింగ్‌తో సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఇటీవల వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వైసీపీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి, పార్టీ మారొద్దని, భవిష్యత్తు బాగుంటుందని హితబోధ చేశారు. అయితే మేయర్‌పై ఉన్న వ్యతిరేకతతో కార్పొరేటర్లు సంతకాలు చేసేందుకు ముందుకొచ్చారని కూటమి నాయకులు చెబుతున్నారు. అయినా సరే నేతలు మాటలను బేఖాతరు చేస్తూ కొందరు కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. దీంతో అప్రమత్తమైన వైసీపీ అధిష్టానం కార్పొరేటర్లను క్యాంప్ నకు మార్చేసింది. బెంగళూరులోని ఊటీ ప్రాంతానికి తరలించింది. వైసీపీ ఎన్ని క్యాంప్‌లు నిర్వహించినా సరే తమ మద్దతు తమకు ఉందని, కూటమి వర్గాలు ధీమాగా ఉన్నాయి.

**ఆశావహులతో తలపోటు:** అధికారం మరో ఏడాది మాత్రమే మిగిలి ఉంటున్నా, పదవులు కోసం కూటమి కార్పొరేటర్లు ఉవ్విళ్లూరుతున్నారు. ప్రధానంగా తెదేపా ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు మేయర్ రేసులో ఉన్నారు. ఉప మేయర్ స్థానానికి జనసేన నుంచి ఇద్దరు కార్పొరేటర్లు పోటీ పడుతుండగా, వారిలో ఒకరు మేయర్ స్థానంపై గురి పెట్టారు. నగరానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు తమ మద్దతుదారులను మేయర్ స్థానంలో కూర్చోబెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల కూటమిలో చేరిన ఓ మహిళా కార్పొరేటరు, మరో స్వతంత్ర కార్పొరేటర్ మేయర్ స్థానాన్ని ఆశిస్తున్నారు. పదవుల పందేరంపై టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యుల మధ్య కూడా ఓ ఒప్పందం కుదిరిందని సమాచారం. అంతేకాదు వైసీపీని వీడి కూటమి పార్టీలకు మద్దతు తెలుపుతున్న కార్పొరేటర్లకు కూడా లాభదాయక పదవులు సిద్ధం చేసినట్లు ప్రచారం జరగుతోంది.

# ఎలా లీజుకిస్తారు

ఆస్తిని ఒక ప్రైవేటు సంస్థకు ఎలా దారాదత్తం చేస్తారో చెప్పాలి. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత వస్తుందీ అని చూస్తే నామమాత్రంగానే ఆదాయం లభిస్తుంది. ఇదేనా చంద్రబాబు చెబుతున్న సంపదసృష్టి అంటూ నిలదీశారు.

## వ్యవస్థలను కుప్పకూలుస్తున్నారు...!

ఈరోజు రాష్ట్రంలో జరిగిన స్థానిక ఉప ఎన్నికల్లో మరోసారి కూటమి ప్రభుత్వం అరాచకానికి పాల్పడిరది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అప్రజాస్వామిక విధానాలకు పాల్పడాల్సిన అవసరం ఉందా? సాధారణంగా ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా, చట్టప్రకారం ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రజాతీర్పునకు అనుగుణంగా పదవులు దక్కుతుంటాయి. కానీ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, దుర్మార్గాలు, బెదిరింపులతో స్థానిక ఉప ఎన్నికల్లో పదవులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నించడం దారుణం. రాష్ట్రంలో శాంతిభద్రతలను కూడా ఫణంగా పెట్టి, ఉప ఎన్నికల్లో పదవులను పొందేందుకు ప్రయత్నించడం హేయం. పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఇటువంటి దౌర్జన్యాలకు ప్రభుత్వమే ప్రయత్నించడం ఎటువంటి సంకేతాలను ఇస్తున్నట్లు? వ్యవస్థలను కుప్పకూల్చి మరో బీహార్‌గా ఈ రాష్ట్రాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. దీనిని వైయస్ఆర్‌సీపీ పూర్తిగా ఖండిస్తోంది. ఎన్నికలకు వెడుతున్న వారిని అడ్డుకోవడం, వారిపై దౌర్జన్యం చేయడం, వాయిదాలు వేయడం, పోలీసులను ప్రేక్షకపాత్రకే పరిమితం చేయడం ఎటువంటి ప్రజాస్వామిక విధానం. వాణిజ్య సముదాయాల కోసం వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఎలా కేటాయిస్తారు? స్టాంప్ డ్యూటీ, మిగిలిన ఇతర పన్నులు దాదాపు రూ.170 కోట్ల వరకు మినహాయింపులు కల్పిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో రాయితీలు ఇచ్చే బదులు ఆ సొమ్ముతో ప్రభుత్వమే వాణిజ్య సముదాయాలను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయాన్ని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ భూమి ద్వారా ఆదాయం పొందాలని భావిస్తే, పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, వివిధ సంస్థలను ఆహ్వానించాలి. లేకపోతే దీనిలో లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయని అనుమానించాల్సి వస్తుందన్నారు.

## బీసీ మహిళపై ఇదా కుట్ర...!

యాదవ సామాజికవర్గంకు చెందిన ఒక బీసీ మహిళకు వైయస్ఆర్‌సీపీ విశాఖ నగర మేయర్‌గా అవకాశం కల్పించింది. నాలుగేళ్ళ పాటు ఆమె మేయర్‌గా కొనసాగారు. ఈ చివరి ఏడాదిని కుట్రలు కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీ ఆమెను పదవి నుంచి దింపేందుకు ప్రయత్నించడం దారుణం. దీనిని బీసీ సామాజికవర్గాలు సహించవని బొత్స సత్యన్నారాయణ మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పారు.రిస్థితుల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన తో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో కోతల్లేని విద్యుత్

వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి భారీ అంచనాలతోనే ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని త్వరితగతిన



అమలు చేసే పనులు మొదలెట్టారు. వచ్చే ఏప్రిల్ నాటికి ఆ పనులు పూర్తయి అసలు సిసల్కైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించేందుకు వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. విశాఖ నగరంలో ఏటా విద్యుత్ వినియోగం పెరుగుతోంది. డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా చేసేందుకు వేసవిలో కాస్త ఇబ్బందే అయినా అవాంతరాలు లేకుండా సరఫరా చేసేందుకు మాత్రం ఈపీడీసీఎల్ నిరంతరం శ్రమిస్తూనే ఉంది. అయితే వేసవిలో సామాన్యులు సైతం ఏసీల వినియోగానికి బాగా అలవాటు పడ్డారు. దీంతో విద్యుత్ అంతరాయాలు పెరిగే ఛాన్స్ ఉంటుందని గ్రహించిన విద్యుత్ జిల్లా అధికారులు ఆ సమస్యను అధిగమించేందుకు ఈ సారి రూ. 18.85 కోట్లతో వివిధ ఆధునిక పనులను మొదలెట్టారు. అందులో భాగంగానే వడ్లపూడి, మధురవాడ, చిట్టివలస, మురళీనగర్ వంటి ప్రాంతాల్లో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. రూ. 3.5 కోట్లతో ఒక్కో సబ్ స్టేషన్ నిర్మాణం శర వేగంగా జరుగుతోంది. కూర్మన్నపాలెం, తెన్నేటి నగర్, చిట్టివలస, సుద్దగెడ్డ వంటి ప్రాంతాల్లో జరుగుతున్న సబ్ స్టేషన్ల నిర్మాణం మరో నెల రోజుల్లోనే పూర్తి కానున్నాయి. దీంతో వేసవి కాలంలో భారీ ప్రమాదాలు సంభవిస్తే తప్ప విద్యుత్ అంతరాయాలకు దాదాపుగా ఫుల్ స్టాప్ పడ్డట్టేనని అధికారులు అంటున్నారు.

## ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన...!

నగరం భారీ ఎత్తున విస్తరిస్తుంది. దీంతో శివారు ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. దీంతో ఉన్న ఫీడర్లపైనే విద్యుత్ ఓవర్ లోడ్ పడుతోంది. ఓవర్ లోడ్ కారణంగా నిత్యం విద్యుత్ ట్రిప్ అవుతోంది. కరెంట్ పోతుండడంతో వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఈపీడీసీఎల్ ఓవర్ లోడ్ ఫీడర్లను గుర్తించింది. ఆయా ఫీడర్లపై అధిక లోడ్‌ను తగ్గించేందుకు రూ. 85 లక్షలతో ఫీడర్లను విభజించే పనికి శ్రీకారం చుట్టారు. పీఎం పాలెం, ఎండాడ నుంచి డ్కెరీఫాం, ఆనందపురం నుంచి హరిత వుడాకి ఇలా పలు చోట్ల ఫీడర్ల విభజన పనులు చేపట్టారు. ఈ పనులన్నీ వచ్చే ఏప్రిల్ 15 నాటికి పూర్తవుతాయని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశాఖ సర్కిల్ సూపరింటెండిరగ్ ఇంజనీర్ జి. శ్యాంబాబు 'మేజర్ న్యూస్ ప్రతినిధి' కి చెప్పారు. లో వోల్టేజీ, ఫ్యూజ్‌లు పోవడం, కరెంట్ పోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగా విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు టీం వర్క్ చేస్తున్నామని వెల్లడిరచారు. అలాగే రూ. 2.5 కోట్లతో 160 కేవీ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 28, 63 కేవీ &ట్రాన్స్‌ఫార్మర్లు, 33 కేవీ, 11కేవీ సబ్ స్టేషన్లలో ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# సంక్షేమమే లక్ష్యంగా ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక పథకాలు



కల్పిస్తుందని చెప్పారు. మైనారిటీలకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందిస్తూ, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ప్రత్యేక శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా చర్యలు చేపట్టిందని అన్నారు. ముస్లిం వక్ఫ్ ఆస్తులపై అక్రమ కబ్జాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. అక్రమంగా భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు. రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తారని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలు కలిగించే ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, సమృద్ధిని అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని నమాజ్‌తో ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ముస్లిం పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ శాసనసభ్యులు రెహ్మాన్, ఇతర ముస్లిం పెద్దలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మలపాలెం ఎం.పి.యు.పి స్కూలుకు
# 4 లక్షల 50 వేల పరికరాలు పంపిణీ

కొత్తవలస . మార్చి 27 మేజర్ న్యూస్ :
మండల కేంద్రంలో నిమ్మలపాలెం ఎంపీపీటి స్కూల్ హెచ్ఎంజి పార్వతి ఆధ్వర్యంలోగురువారం అదమా ఇండియా సౌత్ హెడ్ ఆఫ్ సేల్స్ గంప బాపు నాయుడు ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో నిమ్మలపాలెం ఎంపీపీ స్కూలుకు నాలుగు లక్షల 50 వేల రూపాయల సిఎస్ఆర్ నిధులతో 25 బెంచీలు సిస్టం ప్రింటర్ ఒక ఎల్ఈడి స్మార్ట్ ప్యానల్ స్పోర్ట్స్ కిట్ డ్రమ్స్ సౌండ్ బాక్స్ తదితర పరికరాలు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నేలంశెట్టి గోపమ్మ , ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తల్లి గొప్ప సత్యవతి, గొప్ప బాబు నాయుడు తల్లి బొంపా సింహాచలం, నిమ్మలపాలెం సర్పంచ్ కొట్టియాడ నిర్మల సాయి శ్రీను దంపతులు,స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మి, యుటిఎఫ్ జిల్లా సెక్రెటరి ఈశ్వరరావు మరియు అదమాల్ ఇండియా కె అమర్నాథ్ రెడ్డి సీనియర్ జనరల్ మేనేజర్, ఏఆర్ఎం లక్ష్మణరావు, నిర్మాణ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ మేనేజర్ ఎండి ముస్తఫా, దినేష్ పాల్గొన్నారు... వచ్చిన ముఖ్య అతిథులు పరికరాలను మొదటిగా సందర్శించారు, అనంతరం వచ్చిన ముఖ్య అతిథులందరికీ ఘనంగా సన్మానం చేశారు .. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పుట్టిన ఊరు మర్చిపోలేని గొప్ప బాపు నాయుడుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, నిమ్మలపాలెం ఊర్లో ఉన్న ప్రతి రక్తం సేవా మార్గంలో ఉంటుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తల్లి బొంప సత్యవతి మాటలతో వాపోయారు.. చిన్నప్పుడు ఇక్కడ చదువుకున్న గొంప



బాపు నాయుడు పాఠశాల రుణం తీర్చుకున్నారని ... గతంలో వాళ్ల తల్లిదండ్రుల సహాయంతో ఎంపీపీ స్కూల్ స్థలం విరాళంగా ఇచ్చారని ఇలాంటి వ్యక్తులు విమలపాలెం లాంటి ఊర్లో ఉండటం చాలా గొప్ప విషయమని అన్నారు... రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అదమా సమస్త వారు మరియు నిర్మల ఆర్గనైజేషన్ వారు చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు భారతి మురళీధర్ రామకృష్ణ మరియు రైతు సంఘం నాయకులు గింప కృష్ణమూర్తి, టిడిపి బూత్ ఇన్చార్జి గొంప పోతి నాయుడు, వైసిపి నాయకులు అటవ రమేష్వామ పెద్దలు ప్రజలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు"

**ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు**

ప్రత్యేక పూజలు, మెగా వైద్యశిబిరం, మొక్కలు నాటడం, విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..

విజయనగరం టౌన్, మార్చి 27, మేజర్ న్యూస్:
ప్రముఖ యువనటుడు, మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలను గురువారం నాడు విజయనగరం జిల్లా చిరంజీవి యువత,అంజనీ పుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం మరియు అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత,అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ప్రతినిధులు,జనసేన యువ నాయకులు లోపింటి కళ్యాణ్, సోమాధుల కుమార్,రౌతు కుమార్ ఘనంగా నిర్వహించారు. ముందుగా రాంచరణ్ గోత్రనామాలతో శ్రీ పైడితల్లి, ఎల్లమ్మ





తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కంటోన్మెంట్ రెల్లివీధిలో ఒడ్డి పోలమ్మ ఆలయంలో కాప్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురాన అయ్యలు,పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్య వేదిక అధ్యక్షులు ఆదాడ మోహనరావు, జనసేన రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి కాటం అశ్విని హరయ్యారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన గురాన అయ్యలు, ఆదాడ మోహనరావు,కాటం అశ్విని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ... ప్రపంచంలోనే మెగాఫ్యామిలీ అభిమానులు సేవల్లో ముందుంటారని, దీనికి నిదర్శనం ప్రపంచ నలుమూలలా మెగాభిమానులు ఉన్నారని,మెగాస్టార్ చిరంజీవి వేసిన సేవామార్గంలో ఇప్పటికే వెలకట్టలేని సేవాకార్యక్రమాలు మెగాభిమానులు చేస్తున్నారని, అంజనీ పుత్ర, జిల్లా చిరంజీవి యువత చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం లంకాపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) పుస్తకాలు,పెన్నులు, స్వీట్స్ పంచిపెట్టారు. కాప్స్ హాస్పిటల్ వైద్య శిబిరాల కో ఆర్డినేటర్ పి.కోటిబాబు, డాక్టర్ అనూష సేవలందించిన ఈ శిబిరంలో జనసేన వీరమహిళ మాతా గాయత్రి,తెలుగుదేశం పార్టీ నాయకులు మైలపల్లి పైడిరాజు, జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర, జనసేన యువ నాయకులు పిడుగు సతీష్, ముదిలి శ్రీనివాస్, బొబ్బాది చంద్రునాయుడు,చిన్ని,అరుగుల దిలీప్, బంగారు విజయ్, బొగ్గ సంతోష్, పొట్నూరు సాయి వంశీ, బంగారు జగదీష్, రౌతు రాంకుమార్ తదితరులు హాజరయ్యారు.

# రోడ్డు వెడల్పునకు ప్రతిఒక్కరూ సహకరించాలి



రామభద్రపురం, మార్చి 27, మేజర్ న్యూస్:
మండల కేంద్రంలోని బైపాస్ నుంచి కాంప్లెక్స్కు వెళ్లే రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు కోరారు. గురువారం తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, ఆర్అండ్ జేఈ ప్రణయ ఎస్ఐ వెలమల ప్రసాద్ సమక్షంలో వ్యాపారులతో చర్చించారు. రోడ్డుకు అటువైపు, ఇటువైపు 15 అడుగులమేర ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వెడల్పు కార్యక్రమ పనులు వెంటనే చేపట్టాలని, లేకపోతే తామే జేసీబీలు పెట్టి ఆ క్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా రోడ్డు ఆక్రమణలు చేయడంతో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జనాభా పెరుగుదల దృష్ట్యా రోడ్డు వెడల్పు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీఐ నారాయణరావు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

## జగన్నాధపురం టీచర్స్ కాలనీలో రోడ్లకు
# శంకుస్థాపన సర్పంచ్ బొద్దల పద్మ

బొబ్బిలిరూరల్, మార్చి 27, మేజర్ న్యూస్:
బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో రోడ్ల అభివృద్ధి పనులకు సర్పంచ్ బొద్దల పద్మ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ, ఎంపిటిసి సభ్యులు రౌతు తిరుపతిరావు, ఓంశాంతి ప్రతినిధి రాజేశ్వరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బొద్దల సత్యనారాయణ, ఉరిటి శంకరరావు పాల్గొన్నారు. రోడ్ల అభివృద్ధితో కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌక ర్యాలు కల్పిస్తామని సర్పంచ్ , ఎంపిటిసి సభ్యులు తెలియజేశారు

# అర్హులకు పెన్షన్‌లు మంజూరు చెయ్యాలి:వైసీపీ

చీపురుపల్లి మార్చి 27 మేజర్ న్యూస్:
మండలంలో అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు వంటి పెన్షన్ లు సకాలంలో మంజూరు చెయ్యాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది నెలలు గడిచిన ఒక్క పెన్షన్ కూడా మంజూరు చెయ్యకుండా కూటమి ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శించారు. కాగా 100 రోజులైనా ఉపాధి హామీ పనులు వేతన దారులకు వేతనాలు



చెల్లించని కూటమి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పెన్షన్ల కోసం అర్హులై కూడా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారికి కనీసం పెన్షన్లు అందజేయడం లేదన్నారు. నిరుపేదలైన వితంతువులు, వృద్దులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. మండలంలో సుమారు 250 మంది దరఖాస్తులు చేసుకుని ఉన్నారని వారికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు ఇచ్చే విధానం వుండేదని ప్రస్తుత ప్రభుత్వం ఆ విధానాన్ని కొనసాగించడం లేదని వారు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి తప్పుడు హామీలతో గద్దెనెక్కి 9 నెలలైనా హామీలు, ఒక్క పథకం అమలు చెయ్యకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఉపాధి వేతన దారులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించుకుంటే ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైసీపీ నాయకులు తమ్మిన కృష్ణ, రేవల్ల సత్తిబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, కంది దుర్గారావు, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రభాత్ కుమార్, గురాన జన, మహంతి మురళి, దబ్బాడ ఆనంద్, వెంకీ, రమణ తదితరులు ఉన్నారు.

# నేడు బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

రామభద్రపురం, మార్చి 27, మేజర్ న్యూస్:
మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ, ఈబీసీ కార్పోరేషన్లకు సంబంధించి రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రత్నం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఓబీఎంఎంఎస్ ఆన్లైన్ అప్లికేషన్స్, క్యాస్ట్, నేటివిటీ, ఇన్కం, రేషన్కార్డు, ఆధార్కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, విద్యా అర్హత ధృవీకరణ జెరాక్సు పత్రాలు తీసుకొని 10 గంటలకు హాజరుకావాలని కోరారు.

## పట్టణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మార్చి 27, మేజర్ న్యూస్ : :** రూరల్ మండలం కిల్లిపాలెం2 విశాఖ ఏ కాలనీ ప్రాంతంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు ,శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం స్థానికులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ డ్రైన్లు రోడ్లు పనులు సకాలంలో జరిపే విధంగా చర్యలు తీసుకుంటామని, తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాలు , సిసి రోడ్లు నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

### అధ్యక్షులుగా తంగి శివప్రసాద్ ఘన విజయం




**శ్రీకాకుళం టౌన్, మార్చి 27, మేజర్ న్యూస్:** బార్ అసోసియేషన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కోర్టు ఆవరణంలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు పదవుల పోటీ ఉత్కంఠంగా మారింది. అయితే కోర్టు ప్రాంగణంలో ఐదు శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10గంటల నుండి ఎన్నికలు ప్రారంభమయ్యాయి. బార్ అసోసియేషన్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవటానికి పెద్ద ఎత్తున బారులు తీశారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలు మాదిరిగానే ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఈ ఎన్నికల్లో 12మంది పోటీ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ముగ్గురు పోటీచేశారు. ప్రధాన కార్యదర్శి పోటీలో ఇద్దరు పోటీ చేశారు. బార్ ఎన్నికలు రూమ్ లో కూడా ఓటింగ్ సరళని సీనియర్ న్యాయవాదులు పర్యవేక్షిస్తున్నారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు ఓట్లు 610 కి గాను 575 మంది ఓటు వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణంలో ఆనందంతో బార్ అసోసియేషన్ సభ్యులు ఉత్సవాలు జరుపుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తంగి శివప్రసాద్ 127ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ప్రత్యర్థి కూన రాజారావు గట్టి పోటీ ఇచ్చినప్పటికి చివరి క్షణంలో ఓటమి పాలయ్యారు. అయితే అధ్యక్షులు తంగి శివప్రసాద్ కుటుంబ సభ్యులు తంగి సత్యనారాయణ, తదితరులు న్యాయవాదులు కావడంతో మంచి పేరు సంపాదించుకున్నారు. తంగి కుటుంబానికి అధ్యక్ష పదవిని పట్టం కట్టారు. అనంతరం తంగి శివప్రసాద్ కు పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. వైస్ ప్రెసిడెంట్ గా ఇప్పిలి సీతారాజు, మహిళా ప్రతినిధిగా గురుగుబెల్లి వనజాక్షి, జనరల్ సెక్రెటరీగా పిట్ట దామోదర్ ఎన్నికయ్యారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**నరసన్నపేట మార్చి 27 మేజర్ న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని జమ్ము, కృష్ణానగర్, తామరపల్లి ప్రాంతాలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు. విద్యుత్ లైన్ వెంబడి జంగిల్ క్లియరెన్స్ పనులు నిమిత్తము సరఫరా నిలిపివేయబడినని, వినియోగదారుల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఫయాజ్ అహ్మద్ (ఘని)



**పలాస,మార్చి 27,మేజర్ న్యూస్:** పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.గురువారం ప్రస్తుత అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు అధ్యక్షతన ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది పైల రాజరత్నం నాయుడు (కారు నాయుడు) ఆధ్వర్యంలో పలాస బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.అధ్యక్షులుగా మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ (ఘని), ఉపాధ్యక్షులుగా బి. కామేశ్వర రావు పట్నాయక్, కార్యదర్శిగా బెండి కాళిదాసు,సంయుక్త కార్యదర్శిగా జి.ఎం.ఎస్.అనిల్ రాజ్, కోశాధికారిగా వి.రవి కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా కోత రజిని కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి ఎల్ నారాయణ,పిండి వెంకటరావు, లక్కోజు.చంద్రశేఖర రావు,తాంద్ర మురళి,నాగు,శ్యామ్, ప్రభాకర్, హేమ కుమార్,రవి, చిట్టిబాబు, తెజేశ్వరరావు, దేవరాజు పాల్గొన్నారు. కాగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ (ఘని) పూర్వాశ్రమంలో జర్నలిస్ట్. 1983 నుండి 1999 వరకు పలాస కేంద్రంగా ఈనాడు విలేకరిగా, అనంతరం 99 నుండి 2010 వరకు వార్త విలేకరిగా పని చేశారు.బరంపురం న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రం అభ్యసించిన తర్వాత పలాస కోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. 1970లో ప్రారంభమైన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు స్థాయి నుండి పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వరకు ఎదిగినా ఇంత వరకు ముస్లిం మైనార్టీలకు చెందిన న్యాయవాదులు బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా ఎన్నిక కాలేదు.ఇదే మొదటిసారి. ఫయాజ్ అహ్మద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక పట్ల పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.




## శక్తి యాప్ మహిళలు, బాలికలు రక్షణ యాప్

**శ్రీకాకుళం మార్చి,27, మేజర్ న్యూస్:** శక్తి యాప్ మహిళలు,బాలికలు రక్షణకు ఆపద సమయంలో ఉపయోగపడుతుంది అని శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల,కళాశాల విద్యార్థులకు శక్తి బృందాలు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శ్రీకాకుళం లో రిమ్స్ కళాశాల , మునసబు పేట గాయత్రి కళాశాల, టెక్కలిలో కెజిబివి పాఠశాల ,కాశిబుగ్గ పట్టణ పరిధిలోని మున్సిపాల్టీ మెప్మా మహిళ ఉద్యోగిని లకు శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీముల యొక్క ఎస్ఐలు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు మీ యొక్క సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్ ఓ ఎస్ బటన్, డయల్ 112 నెంబర్



ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాలు పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింసా 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు సేవలను సద్వినియోగం చేసుకోవడం సూచించారు. అదేవిధంగా శక్తి టీమ్ సిబ్బంది పబ్లిక్ ప్రదేశాలు, పట్టణ,గ్రామాలు బస్టాండ్ సందర్శించి మహిళలు విద్యార్థులకు ప్రయాణికులకు శక్తి యాప్ యొక్క ఉపయోగాన్ని తెలియజేసి వారి వారి ఫోన్లు శక్తి యాప్ నిక్షిప్తం చేయించి, రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు.

## నిర్లక్ష్యంగా ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది.. ఖాతాదారుల అసహనం




**నరసన్నపేట మార్చి 27 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచ్ నందు వినియోగదారులకు నిర్లక్ష్యపు సమాధానాలు ఎదురవుతున్నాయి. వినియోగదారులకు సేవలు అందించడంలో సిబ్బంది నిర్లక్ష్య భావన చూపుతున్నారని, బ్యాంకు పనుల నిమిత్తం వచ్చేవారిని గంటల తరబడి కాలయాపన చేయించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న అసౌకర్యాలపై స్థానిక మేనేజర్ రామకృష్ణకు వివరణ అడగగా బ్యాంకులో సిబ్బంది కొరత వల్ల సేవలో సమయాభావం జరుగుతుందని, ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసుకోవచ్చని, మేమేమి చేయలేమని అన్నారు.

ఈ బ్యాంకులో గతంలో సుమారు రెండు కోట్ల పైబడి వివిధ రకాల లోన్ లో అవతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. పలువురు ఉద్యోగుల పత్రాలు ఉపయోగించి అనేక రకాల మోసాలు జరిగినట్లు ఇక్కడ బ్రాంచ్ మేనేజర్ పై గతంలో చర్యలు తీసుకోబడ్డాయి. అయినా సిబ్బందిలో ఎటువంటి మార్పులు లేకపోవడం పట్ల వినియోగదారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నాటు సారా నిర్మూలన ఆంధ్రగా తీర్చిదిద్దాలి

**పలాస,మార్చి 27,మేజర్ న్యూస్:** నాటు సారాయి నిర్మూలన రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దడమే ద్యేయంగా తాము శ్రమిస్తున్నామని శ్రీకాకుళం జిల్లా ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా పలాస మండలం పెదంచల గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వలనే నేడు సమాజంలో అనేక అసాంఘిక కార్యకలాపాలు,మహిళలపై అఘాయిత్యాలు, దాడులు వంటి అనేక సంఘటనలు చోటు



చేసుకోకుంటున్నాయని అన్నారు.నాటు సారాయి రవాణా తయారీ,విక్రయాలు,సారాయి నిషేధించడం వలన కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.నాటు సారాయి తయారు,విక్రయాలు పై ప్రజల వద్ద ఎటువంటి సమాచారం ఉన్న తమకు తెలియపరచి స్తే తాము బహిర్గతం చేసిన వ్యక్తులు పేర్లు బయట పెట్టకుండా తాగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం గ్రామస్తులు తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పలాస తహసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి,పలాస ఎక్సైజ్ సిఐ కె.మల్లిఖార్జున రావు,ఎంపిడిఓ కె.వసంత కుమార్,పెదంచల ఎంపీటీసీ,సర్పంచ్ లు తలగాన. శ్రీరాములు,వరిస.రామారావు,వైస్ ప్రెసిడెంట్ కె.బాలకృష్ణ ,పోలీసు,రెవెన్యూ, సచివాలయ సిబ్బంది,డ్వాక్రా సంఘ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌సీఆర్‌డబ్ల్యూసీ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**విశాఖపట్నం, మార్చి 27, మేజర్ న్యూస్:** విశాఖలోని మీడియాలో పనిచేసి 60ఏళ్లు నిండిన రిటైర్డ్ జర్నలిస్టులకు రూ.4వేలు పెన్షన్.. నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు తమ రియలెస్టెట్ సంస్థ వేసే వెంచర్లలో ప్రతీ ఉగాదికి 10 మందికి 50గాజాల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత డా.కంచర్ల అచ్యుతరావు సంచలన ప్రకటన చేశారు. గురువారం ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ ఉగాది సంబురాల్లో డా. కంచర్ల అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉగాది ఉత్సవాల్లో ఆయన ప్రశంగించారు. సమాజంలో ఏ విషయమైనా బయటకు తెలియాలంటే ఒక్క జర్నలిస్టు వలన మాత్రమే అధి సాధ్యపడుతుందన్నారు. జర్నలిస్టులు లేని సమాజం ఊహకు కూడా అందదన్నారు. ఎక్కడైతే ఒక వర్కింగ్ జర్నలిస్టు పూర్తిస్థాయిలో పనిచేస్తాడో అక్కడ సమస్త సమాచారం ప్రజలకు తెలుస్తుందన్నారు. జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం పనిచేసి 60ఏళ్లు దాటిన రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని.. నేటి వరకూ ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదాన్నారు. అటాంటి రిటైర్డ్ జర్నలిస్టులకు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి నెలకు రూ.4వేలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఏ జర్నలిస్టుకైనా అవసరం ఉన్న సమయంలోనే మనం సహాయ పడితే అది వారికి ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టులంటే నాకు అత్యంత గౌరవం, ఇష్టమని.. జర్నలిస్టుకి చేసే సహాయం సమాజానికి చేసినట్టుగానే తాను భావిస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులంతరికీ ఆరోగ్యపరంగా కావాల్సిన హెల్త్అండ్ ఇన్స్యూరెన్స్ కూడా తాను చేయించానికి ముందుకి వచ్చినట్టు చెప్పారు. జర్నలిస్టులకి కష్టం అంటే సహాయం చేయడానికి సాటి జర్నలిస్టు ముందుకి రావాలని పిలుపునిచ్చారు. ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ, అసోసియేషన్ ఏర్పాటు చేసిన దగ్గర నుంచి జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు. త్వరలోనే అసోసియేషన్ కు సొంత ప్రెస్ క్లబ్ భవనం పూర్తవుతుందన్నారు. రానున్నరోజుల్లో కూడా రాజీలేకుండా జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తామన్నారు. అదే విధంగా అడిగిన వెంటనే కాదనకుండా..





లేదనకుండా ఉగాది సంబురాలకు ఇతోదికంగా సహాయం అందించిన డా.కంచర్ల సేవా నిరతిని కొనియారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఎన్ఎన్ఎన్ నగరంలో ఒక జర్నలిస్టు చాలా ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆయనకు సహాయం చేయాలని అభ్యర్ధించగా.. వివరాలు ట్రస్టు కార్యాలయంలో తెలియజేయాలని.. తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు, కార్యవర్గం డా.కంచర్ల అచ్యుతరావును భారీ పూలమాలలు, పూల వర్షం, జర్నలిస్టుల కరతాళ ధనుల మధ్య ఘనంగా సన్మానించి సత్కరించారు. డా.కంచర్ల సేవలను, జర్నలిస్టులకు, కళాకారులకు తోడుగా నిలిచే విధానాన్ని, ఆయన అందించే సహాయ సహకారాలను కెడబ్ల్యూజేడబ్ల్యూఏ ఉపాధ్యక్షులు పి.బాలభాను(ఈరోజు బాలు) చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, వైద్యులను డా.కంచర్ల ఘనంగా సత్కారించారు. చివరిగా జర్నలిస్టులకు ఉగాది కిట్లను డా.కంచర్ల వితరణ చేశారు. ఉగాది సంబురాల్లో చిన్నారులు చేసిన నృత్యాలు, డా.కంచర్ల అచ్యుతరావు పై స్పెషల్ మ్యూజికల్ సాంగ్, ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఏ ఆవిర్భావం నుంచి చేస్తున్న కార్యక్రమాలపైనా ప్రత్యేకంగా తయారు చేసి ఏవీ విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చందు, యర్రానాగేశ్వర్రావు, వివిఎస్ఆర్, బంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ఎంపీపీగా తాళ్లపరెడ్డి వెంకట రాజారాం ఎన్నిక



**మాడుగుల, మార్చి 27, మేజర్ న్యూస్:** వి మాడుగుల మండల పరిషత్ అధ్యక్షునిగా గాదిరాయ ఎంపీటీసీ టివి తాళపు రెడ్డి వెంకట రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతఏడాది ఎంపీపీ ధర్మజ రాజీనామా చేయడంతో గురువారం తిరిగి ఎంపిపి ఎన్నిక నిర్వహించారు. మాడుగుల టు ఎంపీటీసీ రామధర్మజ రాజారాంని ప్రతిపాదించగా మాడుగుల వన్ ఎంపీటీసీ విజయలక్ష్మి ప్రతిపాదించారు. దీంతో ఎన్నికల అధికారి పి వీరంనాయుడు రాజారామ్ ను ఎంపీపీగా ఎకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఎండిఓకే అప్పారావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెలగపూడి ని కలిసిన కార్పొరేటర్ కెల్లా




**ఆరిలోవ, మార్చి 27, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## బీడీఆర్లు వద్దు నగదు రూపంలోనే పరిహారం కావాలన్న నిర్వాసితులు



**కొయ్యూరు, మార్చ్ 27 మేజర్ న్యూస్:** అనకాపల్లి- అచ్యుతాపురం రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయే నిర్వాసితులతో మునగపాక జనసేన పార్టీ: కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు వారి నమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ముఖ్యంగా టీడీఆర్ బాండ్లు అయితే మాకొద్దు, నగదు రూపంలోనే కావాలని, అలా అయితేనే తాము భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ ఈ రహదారి విస్తరణకు సంబంధించి నగదు చెల్లించేందుకు ప్రభుత్వం వద్ద నిధులులేవన్నారు. దీంతో వీఎంఆర్డీఏ ద్వారా భూ సేకరణ జరుగుతుందని, అందువలన నిర్వాసితులకు నగదు రూపంలో పరిహారం చెల్లించే అవకాశంలేదని తేల్చి చెప్పారు. వీఎంఆర్డీఏ ద్వారా సేకరించే భూములకు ఎక్కడైనా టీడీఆర్ ఇస్తారని తెలిపారు. దీని వలన నిర్వానితులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. టీడీఆర్ లకు మంచి డిమాండ్ ఉందని, వీటిని రాష్ట్రంలో ఎక్కడైన అమ్ముకొనే వీలుందని, అలాగే దీనివలన నిర్వాసితులకు అమౌంట్ కూడా-పెరుగుతుందన్నారు. అలాగే టీడీఆర్ ఎలా విక్రయించుకోవాలో అవగాహన ఇనే కల్పించేందుకు ఒక అసోషియేషన్ ఏర్పాటు చేసుకొంటే వాటిని అమ్ముకోవచ్చన్నారు. టీడీఆర్ వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, మీకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులను అర్థం చేసుకొని రహదారి. విస్తరణకు అందరూ సహకరించాలని, మీ సమస్యలు ఏమున్నా వాటి పరిష్కారానికి తనవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే విజయకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇల్లు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి : ఆర్డీవో రమణ

**రావికమతం మార్చి 27 మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇల్లు క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 30 విడుదల చేసిందని నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ తెలిపారు. గురువారం ఆయన మండలంలో నిర్వహిస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పోరంబోకు, గయ్యాలు, గుట్టలు ప్రాంతాల్లో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారు నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు సంబంధిత గృహ యజమానులు ఆయా తాసిల్దార్ కార్యాలయాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనికోసం ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో డివిజన్ పరిధిలో 357 గ్రామాలకు 208 గ్రామాలలో భూముల రి సర్వే పూర్తయిందన్నారు. తాజాగా డివిజన్ పరిధిలో మండలానికి ఒక గ్రామం చెప్పున 12 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రీ సర్వే చేపట్టామన్నారు. నర్సీపట్నం మండలం వేములపూడి, మాకవరపాలెం మండలం పైడిపాల మినహా 10 గ్రామాలలో క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిందని చెప్పారు. గ్రామసభ నిర్వహించి నిర్ధారించాల్సి ఉందన్నారు. అనంతరం మలి విడతాగా మండలానికి రెండు గ్రామాలు చొప్పున రీ సర్వే చేపడతామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీ సర్వేలో అవకతవకలు తప్పులకు సంబంధించి నిర్వహించిన గ్రామ సభలో 8483 రైతులు దరఖాస్తులు చేయగా వీటన్నిటిని పూర్తిగా పరిష్కరించామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు వేయాలని వినతి

**డుంబ్రిగూడ, మార్చి 27 మేజర్ న్యూస్:** అరకు-పాడేరు ప్రధాన రహదారికి ఆనుకుని ఒంటిపాక కూడలిలోని పట్టం రోడ్డుకు బీటీ వేయాలని జాతీయ రహదారి అధికారులకు జనసేన నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కొర్రా పంచాయతీ ఉప సర్పంచి మల్లికార్జునరావు, జనసేన మండల అధ్యక్షుడు దన్నేశ్వరరావు మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టం రోడ్డు 50 మీటర్ల మేరకు తొలగించబడిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి తొలగించబడడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడుకు మట్టిని వేసి ఎత్తుగా చేయడంతో ప్రయాణికులు ప్రమదాలకు గురవుతున్నారని వారన్నారు. 50మీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలకు అడ్డుకట్టకు ఉపయోగకరంగా ఉంటుందని వారు విన్నవించారు. ఆ పార్టీ నాయకులు బలిజ, కోటేశ్వరరావు పడాల్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఫ్ జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ ఎన్నిక



**కొయ్యూరు మార్చ్ 27 మేజర్ న్యూస్:** జర్నలిస్టల సమస్యల పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ముందుంటారని, హౌసింగ్ , అక్రిటేషన్ మంజూరికై ఎల్లవేళలా ప్రభుత్వంతో చర్చిస్తున్నామనీ ఏ పిడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు హామీ ఇచ్చారు. అల్లూరి జిల్లా కేంద్రంపాడేరు కాఫీ హౌస్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రింట్ మీడియా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.డి .చక్రవర్తినీ, ఉపాధ్యక్షుడిగా కొయ్యూరు పాత్రికేయుడు (నేషనల్ న్యూస్ ఎక్స్ప్రెస్) ధన్యం రాజు సత్యనారాయణను, ప్రధాన కార్యదర్శిగా షేక్ రెహమాన్ తుల్లా (అరకు) , సహాయ కార్యదర్శి డి.రామ చందర్రావు (పాడేరు), కోశాధికారిగా టి. సుఖిల్ కుమార్(పాడేరు), సభ్యులు పి. దేముడు బాబు (పాడేరు), వి .శ్రీను (జి. మాడుగుల) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా నుండి జిల్లా అధ్యక్షుడిగా రాజవొమ్మంగి పాత్రికేయుడు ఈక శ్రీను బాబు (ఇమేజ్)ను, సహాయ కార్యదర్శిగా వీర్రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా నుండి పాడేరు, అరకు, కొయ్యూరు, రాజవొమ్మంగి, చింతపల్లి మండలాల ఏపీడబ్ల్యూజే ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# మానవీయత సేవలు అభినందనీయం

**చీపురుపల్లి మార్చి 27 మేజర్ న్యూస్:**
సమాజంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. మానవీయత సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయం సమీపంలో సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని గద్దె బాబురావు గురువారం ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గద్దె అనురాగ్, రౌతు నారాయణరావు, మీసాల శ్రీధర్, గుడివాడ నారాయణరావు, సూరి, రవి, ఉంగరాల లచ్చయ్య, వి బి కోటేశ్వరరావు, హెచ్ కాంతారావు, పనస రవి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భద్ర మహాంకాలి అమ్మవారితీర్థం

**లక్కవరపుకోట, మార్చి 27 మేజర్ న్యూస్:**
ఎల్ కోట మండల కేంద్రము లోని బి సి కాలనీ లో గల శ్రీ భద్ర మహాంకాళి తీర్థమహోత్సవము బుధవారం వైభవంగా ప్రారంభమైంది ఈ సందర్భంగా జరిగిన తోలేలు పూజలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోళ్ల రాంప్రసాద్ దంపతులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు అలాగే రెబడవరోజు గురువారం అమ్మవారి ఘటాల ఊరేగింపు మేళ తాళాల తోఘనంగా నిర్వాహించారు ఈ వూరేగింపులో గవరవీధి నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించారు ఈ ఆలయ పూజారి బుజ్జి శర్మ అమ్మవారి తీర్ధ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు గవర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ దొడ్డి నాగార్జున ప్రసాద్ ఇతర టీడీపీ నాయకులూ చంద్ర శేఖర్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు గౌరీ సేవా సంగం ఆధ్వర్యములో భారీ అన్నసమారధన ఏర్పాటు చేసారు మందుగుండు సామగ్రి ప్రేమ్ కుమార్ ఆర్ట్స్ సాంస్కృతిక కార్యక్రమాలు తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసారు.



# ఏకాగ్రతతో కృషి చేస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చు

**- నవోదయ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందనలు - మండల విద్యాశాఖ అధికారులు పెంట సత్యనారాయణ, శ్యామ్ సుందర్**

**మక్కువ, మార్చి 27 , మేజర్ న్యూస్ :-**
ఏకాగ్రతతో కృషి చేస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చునని నిరూపించడానికి నవోదయ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే నిదర్శనమని మండల విద్యాశాఖ అధికారులు పెంట సత్యనారాయణ, శ్యామ్ సుందర్ రావు అన్నారు. మక్కువ మండలం పాయకపాడు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న సిహెచ్ యువన్, టి గోవర్ధన్ , చొంగలి హర్షవర్ధన్ ఇటీవల విడుదల చేసిన నవోదయ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఆరవ తరగతిలో ప్రవేశం పొందారు . ఈ నేపథ్యంలో గురువారము నాడు మక్కువ మండల విద్యాశాఖధికారులు పెంట సత్యన్నారాయణ , శ్యామసుందరరావు విద్యార్థుల స్వగ్రామమైన పాయకపాడు , కొండ బుచ్చంపేట గ్రామానికి వెళ్లి విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను స్వగృహం లో కలిసి అభినందనలు తెలియ జేసారు. అనంతనరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాన్ని ప్రశంసిస్తూ, ఏకగ్రాతతో కృషి చేస్తే ఉన్నత ఫలితాలను సాధించవచ్చునన్న ప్రేరణాత్మకమైన సందేశాన్ని ఈ సందర్భంగా వారు అందించారు. ఈ కార్యక్రమం లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ , ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సంతోష్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు చప్ప సూర్యనారాయణ , బొత్స చిట్టిబాబు , ఎస్ ఎం సి చైర్మన్ శ్రీరామ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినం దించారు.



# ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం (బీ కె ఎమ్ యూ) నాయకులు సూరయ్య, మోహన్ లు డిమాండ్**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 (మేజర్ న్యూస్).**
ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపడుతున్న పనులకు గాను ఆయా కూలీలకు ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీ కె ఎమ్ యూ) నాయకులు జి.సురయ్య, మోహన్ రావు లు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 31న పార్వతీపురం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు వీరు తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ఉన్నఉపాధి కూలీలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనాలని వీరు పిలుపునిచ్చారు. జిల్లాలో గత ఏడు వారాలుగా చేసిన ఉపాధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలందరూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిపిన పాదయాత్ర సందర్భంగా అనేక మంది వ్యవసాయ కార్మికులు తన గోడును వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో పెండింగ్ ఉపాధి బిల్లు చెల్లించాలని అనేకమార్లు విన్నవించుకొన్నామని, ప్రభుత్వము జిల్లా ఉన్నతాధికారులు ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో 250 కోట్ల అవినీతి జరిగిందని స్వయంగా అసెంబ్లీలోనే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారని, ఎక్కడ జరిగింది ఎందుకు జరిగిందని కూడా ప్రజలకు తెలియజేయడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత అనేక రకాలుగా అభివృద్ధి చేస్తామని, ఉపాధి కూలీలకు పని దినాలు పెంచుతామని చెప్పారని, కానీ నేటి వరకు వాటి అమలకు పూనుకోకపోగా చేసిన ఉపాధిపనులకు బిల్లులు చెల్లించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వ వైఫల్యమైన అని అన్నారు. అలాగే పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు లేవని, చెరువుల్లో టెంట్లు,మెడికల్ కిట్లు,తాగునీరు వంటివి ఏమీ కనిపించడం లేదని అన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూడలకు మౌలిక సదుపాయాలను కల్పించాలనే డిమాండ్ తో కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, నాయుకులు పూవల ప్రసాదు పత్తిక మోహన్ రావు పాల్గొన్నారు.




# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఘనంగా శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హోమములు**

**డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్న ప్రసాధ వితరణ**

**అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**

**గరుగుబిల్లి, మార్చి27, మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా శ్రీ అనగా దేవి సహిత జైగురు దత్తహోమంలు కార్యక్రమ మును వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహిం చారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదను అందజేయడం జరిగిం దని తెలిపారు. అదే విధంగా ఉప కార చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు, ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరి గింది. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదను స్వీకరించారు.



# అంగనవాడిలో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27, (మేజర్ న్యూస్)**
భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పోస్టులు భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు సిడిపిఒ ఎన్. రాజ్యలక్ష్మి తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈ నెల 26నుండి ఏప్రిల్ 4వరకు భద్రగిరి ఐసిడిఎస్ కార్యాలయానికి నేరుగా లేదా పోస్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పై పోస్టులకు దరఖాస్తు చేయు అభ్యర్థులు స్థానిక వివాహిత అయిండి 1-7-2024 నాటికి 21నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని అన్నారు. ఒకవేళ పదవ తరగతి పాస్ అవని ఎడల 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. అలాగే దరఖాస్తు చేసుకోగోరు అభ్యర్థులు ఎస్.టి.ఐ ఉండాలని అన్నారు. ఈ మేరకు మండలంలో దేరువాడ, బుడ్డెంకర్జ అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు, గడి వంకధార అంగన్వాడీ కేంద్రంలో వర్కర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారంపై చర్యలు

## నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, మార్చి 27, మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి.సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

# మక్కువ పి హెచ్ సిలో క్షయ వ్యాధి పరీక్షలు

**మక్కువ, మార్చి 27, మేజర్ న్యూస్ :-**

మండల కేంద్రమైన మక్కువ పీహెచ్సీలో గురువారంనాడు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి అనుమానితులకు క్షయ వ్యాధి తీవ్రత తెలుకోవాటానికి ఐ సిఎంఆర్ అధ్యర్యం లో సెంట్రల్ టిబి డివిజన్ బృందం సి వై – టిబి పరీక్షలు కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని నాకు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ , టిబి సూపర్వైజర్ నరేష్ తెలిపారు . ఇందులో భాగంగా గురువారం నాడు మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో అనుమానితులకు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగినట్టు వారు తెలిపారు. క్షయ వ్యాధి పరీక్ష నిర్వహించిన 48 గంటలు తరువాత రిజల్ట్ వస్తుందని, ఈ పరీక్ష లో పాజిటివ్ వస్తే టిబి ఇన్ఫెక్షన్ రాకుండా మందులు ఇవ్వటం జరుగుతుందన్నారు .ఈ పరీక్షలు ఎక్కువగా టిబి మందులు వాడుతున్న పేషెంట్ యొక్క కుటుంబ సభ్యులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్లకు ఈ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి వారికి టిబి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ముందు జాగ్రత్తగా ఈ హై రిస్క్ గ్రూప్ వాళ్లకు ఈ పరీక్షా చేయడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి హరికృష్ణ , టిబీ సూపర్వైజర్ నరేష్ , సిహెచ్ఓ నిర్మల తదితరులు పాల్గొనడం జరిగింది.



# బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా శామ్యూల్

**పాలకొండ, మార్చి 27, మేజర్ న్యూస్ :-**

పాలకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ అడ్వకేట్ ఉత్తరావల్లి మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బార్ ప్రెసిడెంట్ గా ముర శామ్యూల్ , వైస్ ప్రెసిడెంట్ గా అల్లు రఘురాం, సెక్రెటరీగా కె.పద్మలత, జాయింట్ సెక్రెటరీ గా దుప్పాడ ఆనందరావు, ట్రెజరర్ గా మరిచెర్ల జగన్మోహన్ రావు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాదులు సీమల కృష్ణరావు, బలగ నరసింహారావు, బొడ్డు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పురుగు మందు తాగిన యువకుడు మృతి

**సీతానగరం మార్చి 27 మేజర్ న్యూస్ :**

మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సింగారపు మహేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అధికంగా మద్యం తాగుడు కి అలవాటు పడి తన భార్య . తల్లిదండ్రులు ఎంత ఎన్నిసార్లు మద్యం మానుకోమని చెప్పిన తన మద్యం అలవాటు మానుకోలేక పోయినాడు దాంతో మరల మంగళవారం రాత్రి అతని మద్యం తాగి ఇంటికి వచ్చేసరికి తన భార్య మరియు తల్లి అడగడంతో మద్యం అలవాటు మానుకోలేక, తన వలనే కుటుంబం మొత్తం బాధపడుతున్నారని మానసికంగా వేదన చెంది ఇంట్లో తన పొలాలకు గురించి తెచ్చుకున్న పురుగులు ముందును త్రాగేసాడు. గమనించిన అమ్మ. భార్య పార్వతిపురం లో కర్షక మహర్షి హాస్పటల్ తీసుకొని వెళ్లగా అక్కడనుండి మెలిగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని ఈ సంఘటనపై మృతిడు తల్లి సింగారపు గౌరమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రాజేష్ తెలిపారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు

**నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ**

**కారివలసలో సత్తిబాబు ఆధ్వర్యంలో సి ఆర్ టి ఎంపిక**

**మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పెద్ద మొత్తంలో రుణాలు**



**గరుగుబిల్లి, మార్చి 27,మేజర్ న్యూస్:**

మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందే లా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) అన్నారు. మండలంలోని చిలకాం పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలో మహిళా సంఘాలకు సంబంధించి సి ఆర్ టి ఎంపికను గురువారం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ 10 మహిళా సంఘా లకు ఒక సి ఆర్ టి ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు.సి ఆర్ టి లు ద్వారా మహిళా సంఘాల సభ్యులు అభివృద్ధికి సంబంధించిన అవస రాలను గుర్తించడం జరుగుతుంద న్నారు.మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పెద్ద మొత్తంలో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రధాన పైపులైనుకు మరమ్మతులు



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి గ్రామంలోకి వస్తున్న ప్రధాన పైపులైను ఇటీవల బద్దలైన కారణంగా గ్రామంలో మంచినీటి సరఫరాను గత నాలుగు రోజుల నుంచి అందివ్వలేదు. ఈ మేరకు స్థానిక పంచాయతీ సర్పంచ్ గురువారం బద్దలైన పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంత ఆవరణలో ఉన్న ప్రధాన పైపులైనుకు పంచాయతీ సిబ్బంది బోరు మెకానిక్‌లో సహకారంతో మరమ్మతులు చేపట్టామని అన్నారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీలో ఎక్కడైనా ఎటువంటి త్రాగునీటి సమస్యలు ఎదురైన తమకు తక్షణమే సమాచారం అందించాలని అన్నారు.

# సభ్యుల క్రెడిట్ ప్లాన్ తప్పనిసరి: ఐకెపి పిడి



**పార్వతీపురం రూరల్ మార్చి 27 (మేజర్ న్యూస్):**

మహిళా సంఘాల్లో ఉన్నటువంటి ప్రతి సభ్యురాలు యొక్క క్రెడిట్ ప్లాన్ తప్పనిసరిగా తయారు చేయాలని ఇందుకోసం ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ యాప్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని డి ఆర్ డి ఏ పి డి ఎం సుధారాణి అన్నారు. మండలంలోని వెంకంపేట గ్రామంలో గల మహిళా సంఘ సభ్యులకు గురువారం మొబైల్ యాప్ యొక్క వినియోగము ఉపయోగము ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ యాప్ యొక్క పూర్తి వివ రాలను సంఘ సభ్యులు తెలుసుకుంటే సంఘం యొక్క బలోపేతం, ఆర్థిక స్థితిగతి ,బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు, బ్యాంకులకు చెల్లిస్తున్న అప్పు అన్ని విషయాలు కూడా పూర్తిగా అవగాహన ఉంటుందని అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు వెలుగు ఏపీఎం , సీసీలు ,డీపీఎల్లో దగ్గరుండి వారిలో అవగాహన కల్పించి మొబైల్ యాప్ యొక్క పనితీరును వివరించారు. రిసెప్షన్లో ఈ శిక్షణలో ఏపీఎం బలగ సన్ని బాబుతో పాటు సీసీలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం

**కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 (మేజర్ న్యూస్)**

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఆంజనేయస్వామి కోవెల వీధిలో ఉంటున్న ఒంటరి మహిళ ముగడ జయమ్మ ఇల్లు బుధవారం అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం సంఘటన జరిగిన బాధితురాలు ఇంటికి వెళ్లి బాధితురాలికి పరామర్శించి, 25 కేజీల బియ్యం మరియు నగదు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఆమె వెంట ఎమ్మార్వో ఎన్.శేఖర, నాయకులు కొండయ్య, కోలా రంజిత్ కుమార్, శ్రీరామమూర్తి నాయుడు, రాజేష్, అనిల్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల





**పెందుర్తి, మార్చి 26 మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 94 వ వార్డు మరియు 97వ వార్డు ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు వేపగుంట మరియు చిన్నముసిడివాడ మసీదుల లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు గారికి సాలువా మరియు టోపీ పెట్టి ఘనంగా సత్కరించుకోవడం జరిగినది అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకమని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ 96వ వార్డు కార్పొరేటర్ శ్రీ పీలా శ్రీనివాసరావు గారు, బిజెపి పార్టీ కన్వీనర్ గొర్ల రామునాయుడు, అయితే సింహాచలనాయుడు గారు, జగన్మోహన్ పాత్రుడు గారు, సేనాతి దేవుడి గారు,రాపర్తి శైలజ కన్నా గారు, ముస్లిం మత పెద్దలు బాబ్జి గారు, బృహన్ గారు, సరిపల్లి ఖాన్ గారు, కన్వీనర్ ఇస్ స్మైల్ గారు, నాగూర్ గారు,సలీం గారు మొదలగు ముస్లిం పెద్దలు మరియు వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ గారు, పిన్నింటి పార్వతి గారు, కంచిపాటి మధుగారు, దాడి సంతోష్ గారు, మండల పార్టీ అధ్యక్షులు కరక దేవుడు గారు, కొరుపోలు రాము నాయుడు గారు, గల్లా శ్రీనివాసరావు గారు, మండా నాగ సుధా గారు,మోటూరు చైతన్య గారు, త్రిబుల్ ఎస్ రమేష్ గారు, తనకాల శ్రీను గారు ఎర్ర నాగరాజు గారు, హైమావతి గారు, మొదలగు స్థానిక ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగన్వాడీ కార్యకర్తలకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం



**గొలుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ :** గొలుగొండ మండలంలో జోగుంపేట జడ్పీ హెచ్ స్కూల్లో గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమాలు జోగంపేట జడ్పీ హైస్కూల్ లో 24/03/2025-నుండి 26/03/2025 తేదీ వరకు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమంలో పోషణ బి పడాయి బి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు ఈ పథకం వల్ల ఆరేళ్ల లోపు పిల్లలకు 85% మెదడు అభివృద్ధి చెందుతుంద ని తెలియజేశారు ఆరేళ్ల లోపు పిల్లలకు సరియైన పోషణ విద్య ను అందించడం అవసరమని అన్నారు ముఖ్యముగా పిల్లల్లో సామాజికంగా నైతికంగా అభివృద్ధి భావోద్వేగం తగ్గడంతో పాటు సాంస్కృతిక మాతృభాష కమ్యూనికేషన్ వంటి లక్షణాలు అలవాటు పడేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు మరియు ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన శారీరకంగా ను మానసికంగాను పిల్లలు దృఢ పడతారని తెలిపారు అంగన్వాడి కేంద్రాలను ప్రీస్కూల్ గా మార్చడం వల్ల వారికి ప్రారంభ విద్య అలవాటు పడుతుందని అన్నారు ఈ శిక్షణ వల్ల పిల్లలకు సరే విద్య ఆరోగ్యం సమకూరుతాయనిసిడిపిఓ శ్రీ గౌరీ ముగింపు కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సత్య శ్రీ. సత్యవతి నాగజ్యోతి విజయలక్ష్మి మరియు బి పి సి కిరణ్ పాల్గొని ఉన్నారు

# రెండింటికి చెడ్డ రేవడిలా చెరుకు రైతులు



**రావికమతం మార్చి 27 మేజర్ న్యూస్:** మండలంలో చెరుకు సాగు చేస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సభ్య రైతులు రెండింటికి చెడ్డ రేవడిలా మిగిలిపోయారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ తో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం పది రోజుల క్రితం పడిన చెరుకును ఫ్యాక్టరీకి తరలించేందుకు రావికమతం చెరుకుతూనిక కేంద్రానికి తీసుకొచ్చారు. రోజులు గడుస్తున్న ఈ చెరుకు ను ఫ్యాక్టరీకి తరలించలేదు. దీంతో చెరుకు ఎండలకు ఎండిపోయింది. దీనిని బెల్లం తయారీకి ప్రైవేట్ వర్తకలు కూడ కొనుగోలుకు నిరాకరించారు. ఫ్యాక్టరీ యజమాన్యానికి, చెరుకు తరలించే కాంట్రాక్టర్ కు మధ్య వివాదం తో తూనిక కేంద్రంలో 20 మంది రైతులకు చెందిన చెరుకు ఎండిపోయింది. వేసవి తీవ్రతతో మరొక 2 వేల టన్నుల చెరుకు రైతుల పొలంలోనే ఎండిపోతున్న వైనాన్ని ప్రజా ప్రతినిధులు ఫ్యాక్టరీ యజమాన్యం వద్ద రైతులు గోడు వెళ్లబుచ్చుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారు. దీంతో బుధవారం రైతులు చెరుకుతూనిక కేంద్రమం వద్ద ఆందోళన చేపట్టారు. అయినప్పటికీ వీరి రోదన అరణ్య రోదనగానే మిగిలిపోయింది. ఈ కార్యక్రమంలో వేపాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 29న జెండా ఆవిష్కరణ

**డుంబ్రిగుడ, మార్చి 27, మేజర్ న్యూస్:** మండల కేంద్రం డుంబ్రిగుడలో ఈనెల 29న తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు తెలిపారు. యూనియన్ బ్యాంకు సమీపంలో జెండాను ఆవిష్కరిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఆ పార్టీ నాయకులు స్వామి, గీత, దన్నెరావు, రవి, జక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు జర్నలిస్ట్ ల ఉగాది సంబరాలు



**అక్కయ్యపాలెం, మార్చి 27 మేజర్ న్యూస్:** జర్నలిస్ట్ లు, వారి కుటుంబ సభ్యులు కోసం ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా శుక్రవారం ఉగాది సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు తెలిపారు. గురువారం ఇక్కడ అక్కయ్య పాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేట్ హొటల్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ కార్య వర్గ సమావేశం నిర్వహించి జర్నలిస్ట్ లకు సంబందించిన పలు అంశాలు పై చర్చించారు.. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం ఆల్పాహారము నుంచి మధ్యాహ్నం విందు వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు..సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణము నిర్వహించి పంచాంగ పుస్తకాలు జర్నలిస్ట్ లకు అందచేస్తామన్నారు.ప్రత్యేక ఆకర్షణ గా.లక్కీ డీప్ ఏర్పాటు చేసామన్నారు.. జర్నలిస్ట్ లకు సంబందించిన సంక్షేమ పదకాలు అమలు కోసం ప్రభుత్వం ప్రత్యేకముగా నిధులు కేటాయించాలని,జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించి రూపకల్పన చేసిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు. కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని గంట్ల శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షులు. పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఇటీవల విశాఖ లో 650 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్ లలో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. ఉగాది సంబరాలు జయప్రదము చేయాలి అని వీరు కోరారు..రాష్ట్ర నాయకులు హొజరు కానున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ. సాంబ శివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కొచ్చెర్ల శ్రీనివాస్,గాజువాక, మధురవాడ,యూనియన్ నేతలు గొడబ రాంబాబు, ఆనంద్,రంగ ధామము, కోశాధికారి సీతారామ మూర్తి,ఉపాధ్యక్షులు రామ కృష్ణ, బందరు శివ ప్రసాద్,ఎంవీ రాజశేఖర్, నాయుడు గణపతి, బొబ్బర ప్రసాద్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి చేయాలి: ఎంపీటీసీ కృష్ణవేణి



**మునగపాక, మార్చి 27 మేజర్ న్యూస్:** మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఎంపీటీసీ నిధులు సుమారు 5 లక్షలతో బుధవారం సిసి రోడ్డునకు ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి , కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, మండల పరిషత్ సమావేశంలో అతిథిగా వచ్చిన స్థానిక సభ్యులు సుందరపు విజయ కుమార్ ఎన్నికల వరకే పార్టీలని గ్రామాల అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారని ఎంపీటీసీ కృష్ణవేణి అన్నారు, అలాగే గతంలో ఎంపిటిసి నిధులు ఐదు లక్షలతో కాపు సంఘం కమ్యూనిటీ హాల్ కి కూడా నిధులు మంజూరు చేసామని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, మొల్లేటి ఆనంద్ , పల్లె నర్సింగ రావు,పల్లి రాజు, మొల్లేటి నారాయణరావు, ఎస్ రామకృష్ణ, శరణం సుబ్రహ్మణ్యం, మొల్లేటి పవన్ ,శరగడం రామారావు తదితరులు పాల్గొన్నారు

# 'ప్లాటినం'తో ఉగాదిని ప్రత్యేకంగా జరుపుకోండి

విశాఖపట్నం, మార్చి 27, మేజర్‌న్యూస్:
'ఉగాది'కి తెలుగు లోగిళ్లలో ఎంతో ప్రత్యేకత ఉంది. వసంత ఋతువును ఆహ్వానిస్తూ.. కొత్త ఆరంభాలకు సంకేతంగా ఈ పండగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు సంప్రదాయాన్ని పాటిస్తూ ఆనందాన్ని పంచుకుంటూ, కొత్త అధ్యాయాన్ని స్వాగతించేందుకు కలుసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని, అరుదైన, విలువైన 'ప్లాటినం'తో మరింత విశిష్టంగా మార్చుకోవచ్చు. శాశ్వతమైన కాంతిని కలిగి ఉన్న ఈ ప్లాటినం ఉగాది నాడు కొత్త అవకాశాలు, ఆకాంక్షలకు వేదికగా నిలవనుంది. మీ కోసం ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందాలనుకున్నా, మీ ప్రియమైన వారికి అర్థవంతమైన బహుమతిని అందించాలనుకున్నా, ప్లాటినం ఆభరణాలు వైపు చూడవచ్చు. మెన్ ఆఫ్ ప్లాటినం, ప్లాటినం ఎవారా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ కలవు. ఇవి పురుషులు, స్త్రీలు, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలు. ఏది ఎంచుకున్నా ప్లాటినం మృదువైన మహత్యం ఉగాది వేడుకలకు మరింత అందాన్ని తెస్తుంది. 95 శాతం స్వచ్ఛత కలిగిన ప్లాటినం అత్యంత విలువైన లోహాలలో ఒకటిగా పేరు పొందింది. నక్షత్రాలలో పుట్టిన ఈ అరుదైన లోహం దినసరి వాడకంలోనూ తన ప్రకాశాన్ని, రూపాన్ని కోల్పోదు. మెన్ ఆఫ్ ప్లాటినంలోని ఆకర్షణీయమైన గొలుసులు, ప్లాటినం ఎవారాలోని ఉంగరాలు, చెవి గొలుసులు, కంకణాలు, ప్లాటినం లవ్ బ్యాండ్స్ లోని శాశ్వతమైన ప్రేమ ప్రతీకలు మనస్సుకు ఎంతో హాయిని ఇస్తాయి. ప్రతీ ఆభరణం ఒక కళాఖండంగా ఉంటుంది. ఈ ఉగాది నాడు అందమైన ప్లాటినం ఆభరణాలు ధరించండి. ఇవి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆభరణాల దుకాణాలలో లభ్యమవుతున్నాయి.

## బకాయి ఉన్న 10 వారాల ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి

బాడంగి, మార్చి 27, మేజర్ న్యూస్:



ఉపాధి హామీ పనులు చేస్తున్నటువంటి వేతనదారులు వేతనం గత పది నెలల నుండి చెల్లించలేదని తక్షణం వారి వేతనం బిల్లులు చెల్లించాలని సిపిఎం పార్టీ బాడంగి మండలం కార్యదర్శి ఏ.సురేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పని చేస్తున్నటువంటి కూలీలకు 10 వారాలుగా బిల్లులు పడకపోవడం చాలా అన్యాయమని అన్నారు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సరే చెరువు పనులు చేస్తున్నారు అయినా సరే సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు మెజర్మెంట్ ప్రకారం పని చేసిన సరే సరైన కూలి రావడంలేదని ఆయన దృష్టికి ఉపాధి కూలీలు తీసుకొచ్చారు వారం రోజులు పని చేస్తే మూడు రోజులకే మస్టర్లు వేయడం కొన్ని దగ్గర్లో జరుగుతుందని ఆయన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ గారు ఉపాధి కూలీలకు రోజుకు 300 రూపాయలు కూలి వచ్చేటట్టు చూడాలని చెప్పినా సరే రోజుకి 80 రూపాయల నుంచి వంద రూపాయలు రావడం సాధ్యం కావడం లేదు అన్నారు భవిష్యత్తులో రెండు పూటలు పని పెడితే ఉపాధి కూలీలని ఏకం చేసి ఆందోళన చేస్తామని అన్నారు. వెంటనే బకాయి ఉన్న బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఎండలు తీవ్రంగా ఉన్నాయి కావున ప్రభుత్వ అధికారులు స్పందించి టెంట్లు మంచినీటి సదుపాయం కూలీలకు ఏమైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే వెంటనే వైద్యం చేయడానికి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ దగ్గరలో ఉంచాలని ఆయన అధికారులను కోరారు.

## వైస్ సర్పంచిగా తాళ్లపూడి రమణ ఏకగ్రీవ ఎన్నిక

నెల్లిమర్ల, మార్చి 27, మేజర్ న్యూస్:
మండలంలోని పూతికపేట వైస్ సర్పంచి ఎన్నిక ఏకగ్రీవమైంది. వైస్ సర్పంచిగా తాళ్లపూడి రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ సర్పంచి పత్తిగిడి కృష్ణ రాజీనామా చేయడంతో గురువారం ఎన్నిక నిర్వహించారు. వైస్ సర్పంచికి ఒకే నామినేషన్ దాఖలుకావడంతో ఏకగ్రీవమైంది. ఈఓపీఆర్ డీ శంకర్ జగన్నాథం ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి రమణని సర్పంచి లెంక మంగమ్మ, లెంక గోవింద అభినందించారు.



# సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంను పరిశీలించిన ఎ ఈ శివ కుమార్.!

## తాగు నీటికొరత కొరతలేకుండా చూడాలని ఆదేశాలు.!

మెరకముడిదాం మార్చి 26 మేజర్ న్యూస్.
మెరకముడిదాం మండలంలో ఎం. రావివలస గ్రామంలో చేతిపంపుల నిర్వహణ కార్యక్రమాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ బుధవారం పరిశీలించారు. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉన్నందున దానిని అధిగమించేందుకు ప్రతి ఏటా ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ తరపున మండల పరిషత్ కార్యాలయం ను అనుసంధానం చేసుకొని సమ్మర్ క్రాస్ ప్రోగ్రాము అనగా చేతి పంపులు నిర్వహణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో 29 పంచాయతీల్లో సమ్మర్ క్రాస్ ప్రోగ్రాముని ఆ శాఖ బోర్ మెకాననిక్ లు ద్వారా చేపట్టుటకు ఇదివరకే మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు జెండా ఊపి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాముని ఎమ్ రావివలస గ్రామంలో సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు ఆద్వర్యం లో రాజు తదితరులు చేతి పంపులు మరమత్తులు చేసే కార్ర్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రోగ్రాం ను ఆ శాఖ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. క్రాస్ ప్రోగ్రాంలో అవసరమయ్యే మెటీరియల్ అందుబాటులో ఉందని, బోర్వెల్ లో మంచినీటి లభ్యత ఉన్నంతవరకు పైపులైను వేసి తాగునీటిని ప్రజలకు అందించాలని ఏఈ శివకుమార్ కోరారు. అనంతరం ఏఈ శివకుమార్ సోమలింగాపురం ఎస్ డబ్ల్యు పి సి ని అనగా ఘన పదార్ధాల నుండి సంపదను సృష్టించే కేంద్రం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు సోమలింగాపురం ఇంజనీరింగ్ అసిస్టెంట్ జగదీష్ పాల్గొన్నారు.





## మహిమాన్వితం సాయినాధుని స్మరణ

### - సాయి గురు విజయరామయ్య

పూసపాటిరేగ,మార్చి 27, మేజర్ న్యూస్ :
షిరిడి సాయి నాధుని నామస్మరణ మహిమాన్వితమని సాయి గురు బొడ్డు విజయరామయ్య అన్నారు. మండలంలోని కందివల సమీపంలో ఉన్న ప్రసిద్ధ ఆధ్యాత్మిక షిరిడి సాయి క్షేత్రంలో భక్తుల ఆధ్వర్యంలో పోలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం కాకడ హారత్తో ప్రారంభమైన కార్యక్రమం సాయినాధునికి సుప్రభాత సేవతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయినాధునికి పలు రకాల పుష్పాలతో అలంకరించారు. విజయరామయ్య షిరిడి సాయినాధుని జీవిత సత్యాలను తెలిపే ఉపన్యాసం భక్తులను ఆలోచింపజేసింది. సాయినాధుని కీర్తనలతో సాయినాధుని క్షేత్రం భక్తుల తన్మయత్వంగా మారింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవగా అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.



## నేడు నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం

నెల్లిమర్ల, మార్చి 27, మేజర్ న్యూస్:
నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ కె అప్పలరాజు తెలిపారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో 20 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, అన్ని విభాగాల అధికారులు పాల్గొనాలని కమిషనర్ పిలుపునిచ్చారు.



# శ్యామాయవలస ఉప సర్పంచ్‌గా బొత్స శ్రీదేవి ఎన్నిక.!

## ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన ఎ. ఒ సుధాకర్ పట్నాయక్.!



మెరకముడిదాం మార్చి 27 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలంలో శ్యామాయవలస గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా రెండవ వార్డ్ సభ్యురాలు బొత్స. శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి మరియు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్యామాయవలస గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తం గురువారం ఉదయం 11 గంటలకు ఎన్నికల నిర్వహణ అధికారి సుధాకర్ పట్నాయక్ నామినేషన్లను స్వీకరించారు. అయితే ఈ ఉప సర్పంచ్ ఎన్నికలకు ఒకే ఒక నామినేషన్ ను రెండవ వార్డ్ మెంబర్ బొత్స. శ్రీదేవి దాఖలు చేసారు. మూడవ వార్డు మెంబర్ దాసరి. బంగారు నాయుడు దీనిని ప్రతిపాదించగా 7వ వార్డు మెంబర్ మండల. లక్ష్మి బలపరచడం జరిగిందని తెలియజేశారు. దీంతో 27ు3- 2025 న శ్యామాయవలస లో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికకు రెండవ వార్డు సభ్యురాలు బొత్స. శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడమైనదని ఎన్నికల నిర్వహణ అధికారి సుధాకర్ పట్నాయక్ వెల్లడించారు. అనంతరం ఉప సర్పంచ్ బొత్స. శ్రీదేవికి ఎన్నిక ధ్రువపత్రం అందించారు. ఇదిలా ఉండగా గత నాలుగు సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఉప సర్పంచ్ ఎన్నికలకు తెరపడినట్లు అయింది. ఉప సర్పంచ్ గా బొత్స. శ్రీదేవి ఎన్నిక పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ రెడ్డి శాంతమ్మ తో పాటు వార్డు సభ్యులు ఉప సర్పంచ్ శ్రీ దేవికి అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి మండల పంచాయతీ విస్తరణ అధికారి విశ్వనాథం పాల్గొన్నారు.

### హెల్త్ అసిస్టెంట్‌లను ఘనంగా సన్మానించిన

# వైద్యాధికారులు మరియు సిబ్బంది



కొత్తవలస, మార్చి 27 మేజర్ న్యూస్:

మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యధికారులు డా " గోపాలకృష్ణ, డా " సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో సూపర్వైజర్స్, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఏమ్స్ కలిపి ఇటీవల జిల్లాలో ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ గా లోగిసా సత్యారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిణి డా " జీవన రాణి, జిల్లా టీబీ అధికారి డా " రాణి ఆధ్వర్యంలో బెస్ట్ హెల్త్ అసిస్టెంట్ గా అవార్డు అందుకున్న సంగతి విధితమే ఈ నేపథ్యంలో గురువారం ఉదయం వైద్యధికారులు డా " గోపాలకృష్ణ, డా " సింహాద్రి నాయుడు, సూపర్ వైజర్స్,,ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఏమ్స్, సత్యారావు ని, 100 డేస్ టీబీ ప్రోగ్రాం లో ఎక్కువ ఎక్స్ రే లు స్ఫూటుం టెస్ట్ లు ప్రజలు లో టీబీ పై అవేర్నెస్ కల్పించినందుకు ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ని శాలువా, మెమంటోస్ తో ఘనంగా సన్మానించి అభినందించారు. సత్యారావు సేవలు కొనియాడుతూ అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని అవార్డులు పొందాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు 400 దరఖాస్తులు

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ




బాడంగి, మార్చి 27, మేజర్ న్యూస్:

ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుద్యోగులకు ఉపాధిని కల్పించడం కోసం ప్రభుత్వం సబ్సిడీపై బీసీ కార్పొరేషన్ రుణాలను ఇస్తుందని దానికోసం చివరి తేదీ కు వివిధ యూనిట్లు కు గాను సుమారుగా 400 మంది ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈనెల 29వ తేదీన మండలంలో ఉన్నటువంటి సచివాలయాల్లో ఉదయం కొన్ని సచివాలయాల్లోనా మధ్యాహ్నం మరికొన్ని సచివాలయాల్లోనా దరఖాస్తులను పారదర్శకంగా స్క్రూటినీ చేసి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు అందించడం జరుగుతుందని కావున దరఖాస్తుదారులందరూ ఆయా సచివాలయాలకు హాజరు అవ్వాలని ఆయన కోరారు.



# ఘనంగా ఈశన్యేస్వరాలయ వార్షికోత్సవం

### భారీ ఎత్తున అన్నదానం

రామభద్రపురం, మార్చి 27, మేజర్ న్యూస్:

మండల కేంద్రంలో ఉన్న ఈశాన్య ఈశ్వర ఆలయం మూడవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈశ్వరునికి ఉదయం 6 గంటల నుంచి మహా పాలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో యజ్ఞం కూడా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళచే కోలాటాలు నిర్వహించారు ఉదయం10 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల నుంచి అదికసంఖ్యల్లో భక్తులు వచ్చారు మధ్యాహ్నం 12 గంటలుమహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి చొక్కాపు రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయం

### - జిల్లా విద్యాధికారి మాణిక్యం నాయుడు

పూసపాటిరేగ, మార్చి 27, మేజర్ న్యూస్:

సామాజిక సేవే పరమావధిగా హెచ్ ఎస్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు అన్నారు. మండలంలోని పెద్ద పతివాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హెచ్ఎస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన చేతిబోరును జిల్లా విద్యాశాఖ



అధికారి మాణిక్యం నాయుడు లాంఛనంగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాణిక్యం నాయుడు మాట్లాడుతూ సమాజ హితం కోసం హెచ్ఎస్ ఫౌండేషన్ సేవలో అభినందనీయమన్నారు. ప్రాథమిక పాఠశాలకు తాగునీటి సమస్య ఉందని ఆ సంస్థ సామాజిక స్పృహలో భాగంగా రూ. 1.30 లక్షలు వెచ్చించి తాగునీటి సమస్యను పరిష్కరించడం అభినందనీయమన్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాణిక్యం నాయుడు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాధికారి వెంకటరమణ, హెచ్ఎస్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్ వి ఎన్ మూర్తి,మండల విద్యాధికారి పాపి నాయుడు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గోవిందరావు, సర్పంచు పైడి రాము తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రేగాన



నెల్లిమర్ల, మార్చి 27, మేజర్ న్యూస్:

వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నెల్లిమర్ల మండలం సీతారామునిపేట గ్రామానికి చెందిన రేగాన శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రేగాన వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ గా, ఎస్సీ సెల్ అధికార ప్రతి నిధి తా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ కురసాల కన్నబాబుకు, జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు, మాజీ ఎంపీ బెల్లానకు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబుకు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు రేగాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాటు సారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన సదస్సు

### ఎక్సైజ్ సిఐ చిన్నం నాయుడు

బొబ్బిలిరూరల్,మార్చి 27: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలంలోని నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలన కోసం కోయ్య కొండవలస గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే నాటు సారా నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన ప్రచార రథంతో కూడా కోయ్య కొండవలస మరియు నిమ్మలపాడు గ్రామంలో నాటు సారా కి వ్యతిరేకంగా ప్రచారం చేయడం జరిగింది. ఎవరైనా నాటు సారా తయారు చేసిన అమ్మిన వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి ఎక్సైజ్ సిఐ పి. చిన్నం నాయుడు తెలిపారు.

# నిమ్మలపాలెం ఎం.పి.యు.పి స్కూలుకు 4లక్షల 50 వేల పరికరాలు పంపిణీ



కొత్తవలస . మార్చి 27 మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలో నిమ్మలపాలెం ఎంపీఓపి స్కూల్ హెచ్ఎంజి పార్వతి ఆధ్వర్యంలోగురువారం అడమా ఇండియా సౌత్ హెడ్ ఆఫ్ సేల్స్ గంప బాపు నాయుడు ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో నిమ్మలపాలెం ఎంపీపీ స్కూలుకు నాలుగు లక్షల 50 వేల రూపాయల సిఎస్ఆర్ నిధులతో 25 బెంచీలు సిస్టం ప్రింటర్ ఒక ఎల్ఈడి స్మార్ట్ ప్యానల్ స్పోర్ట్స్ కిట్ డ్రమ్స్ సౌండ్ బాక్స్ తదితర పరికరాలు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నేలంశెట్టి గోపమ్మ , ఎమ్మెల్యే కోలాల లలిత కుమారి తల్లి గొప్ప సత్యవతి, గొప్ప బాబు నాయుడు తల్లి బొంపా సింహాచలం, నిమ్మలపాలెం సర్పంచ్ కొట్టియాడ నిర్మల సాయి శ్రీను దంపతులు,స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మి, యుటిఎఫ్ జిల్లా సెక్రెటరీ ఈశ్వరరావు మరియు అడమాల్ ఇండియా కె అమర్నాథ్ రెడ్డి సీనియర్ జనరల్ మేనేజర్, ఏఆర్ఎం లక్ష్మణరావు, నిర్మాణ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ మేనేజర్ ఎండి ముస్తఫా, దినేష్ పాల్గొన్నారు... వచ్చిన ముఖ్య అతిథులు పరికరాలను మొదటిగా సందర్శించారు, అనంతరం వచ్చిన ముఖ్య అతిథులందరికీ ఘనంగా సన్మానం చేశారు .. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పుట్టిన ఊరు మర్చిపోలేని గొప్ప బాపు నాయుడుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, నిమ్మలపాలెం ఊర్లో ఉన్న ప్రతి రత్నం సేవా మార్గంలో ఉంటుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తల్లి బొంప సత్యవతి మాటలతో వాపోయారు.. చిన్నప్పుడు ఇక్కడ చదువుకున్న గొంప బాపు నాయుడు పాఠశాల రుణం తీర్చుకున్నారని ... గతంలో వాళ్ల తల్లిదండ్రుల సహాయంతో ఎంపీపీ స్కూల్ స్థలం విరాళంగా ఇచ్చారని ఇలాంటి వ్యక్తులు విమలపాలం లాంటి ఊర్లో ఉండటం చాలా గొప్ప విషయమని అన్నారు... రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆడమా సమస్త వారు మరియు నిర్మల ఆర్గనైజేషన్ వారు చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు భారతి మురళీధర్ రామకృష్ణ మరియు రైతు సంఘం నాయకులు గింప కృష్ణమూర్తి, టిడిపి బూత్ ఇన్చార్జి గొంప పోతి నాయుడు, వైసిపి నాయకులు అటవ రమేశ్గ్రామ పెద్దలు ప్రజలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు"

## ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యాలు

### ప్రత్యేక పూజలు, మెగా వైద్యశిభిరం, మొక్కలు నాటడం, విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..

విజయనగరం టౌన్, మార్చి 27, మేజర్ న్యూస్:

ప్రముఖ యువనటుడు, మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలను గురువారం నాడు విజయనగరం జిల్లా చిరంజీవి యువత,అంజనీ పుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం మరియు అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత,అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ప్రతినిధులు,జనసేన యువ నాయకులు లోపింటి కళ్యాణ్, సోమాధుల కుమార్,రౌతు కుమార్ ఘనంగా నిర్వహించారు. ముందుగా రాంచరణ్ గోత్రనామాలతో శ్రీ పైడితల్లి, ఎల్లమ్మ





తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కంటోన్మెంట్ రెల్లివీధిలో ఒడ్డి పోలమ్మ ఆలయంలో కాష్వి హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురాన అయ్యాలు,పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్య వేదిక అధ్యక్షులు ఆదాడ మోహనరావు, జనసేన రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి కాటం అశ్విని హరయ్యారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన గురాన అయ్యాలు, ఆదాడ మోహనరావు,కాటం అశ్విని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురాన అయ్యాలు మాట్లాడుతూ... ప్రపంచంలోనే మెగాఫ్యామిలీ అభిమానులు సేవల్లో ముందుంటారని, దీనికి నిదర్శనం ప్రపంచ నలుమూలలా మెగాభిమానులు ఉన్నారని,మెగాస్టార్ చిరంజీవి వేసిన సేవామార్గంలో ఇప్పటికే వెలకట్టలేని సేవాకార్యక్రమాలు మెగాభిమానులు చేస్తున్నారని, అంజనీ పుత్ర, జిల్లా చిరంజీవి యువత చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం లంకాపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) పుస్తకాలు,పెన్నులు, స్వీట్స్ పంచిపెట్టారు. కాష్వి హాస్పిటల్ వైద్య శిబిరాల కో ఆర్డినేటర్ పి.కోటిబాబు, డాక్టర్ అనూష సేవలందించిన ఈ శిబిరంలో జనసేన వీరమహిళ మాతా గాయత్రి,తెలుగుదేశం పార్టీ నాయకులు మైలపల్లి పైడిరాజు, జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర, జనసేన యువ నాయకులు పిడుగు సతీష్, ముదిలి శ్రీనివాస్, బొబ్బాది చంద్రునాయుడు,చిన్ని,అరుగుల దిలీప్, బంగారు విజయ్, బొగ్గు సంతోష్, పొట్నూరు సాయి వంశీ, బంగారు జగదీష్, రౌతు రాంకుమార్ తదితరులు హాజరయ్యారు.

# రోడ్డు వెడల్పునకు ప్రతిఒక్కరూ సహకరించాలి



రామభద్రపురం, మార్చి 27, మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని బైపాస్ నుంచి కాంప్లెక్సుకు వెళ్లే రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు కోరారు. గురువారం తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, ఆర్అండ్ జేఈ ప్రణయ ఎస్ఐ వెలమల ప్రసాద్ సమక్షంలో వ్యాపారులతో చర్చించారు. రోడ్డుకు అటువైపు, ఇటువైపు 15 అడుగులమేర ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వెడల్పు కార్యక్రమ పనులు వెంటనే చేపట్టాలని, లేకపోతే తామే జేసీబీలు పెట్టి ఆ క్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా రోడ్డు ఆక్రమణలు చేయడంతో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జనాభా పెరుగుదల దృష్ట్యా రోడ్డు వెడల్పు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీఐ నారాయణరావు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

# అర్హులకు పెన్షన్‌లు మంజూరు చెయ్యాలి:వైసీపీ

చీపురుపల్లి మార్చి 27 మేజర్ న్యూస్:

మండలంలో అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు వంటి పెన్షన్ లు సకాలంలో మంజూరు చెయ్యాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది నెలలు గడిచిన ఒక్క పెన్షన్ కూడా మంజూరు చెయ్యకుండా కూటమి ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శించారు. కాగా 100 రోజులైనా ఉపాధి హామీ పనులు వేతన దారులకు వేతనాలు



చెల్లించని కూటమి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పెన్షన్ల కోసం అర్హులై కూడా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారికి కనీసం పెన్షన్లు అందజేయడం లేదన్నారు. నిరుపేదలైన వితంతువులు, వృద్ధులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. మండలంలో సుమారు 250 మంది దరఖాస్తులు చేసుకుని ఉన్నారని వారికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు ఇచ్చే విధానం వుండేదని ప్రస్తుత ప్రభుత్వం ఆ విధానాన్ని కొనసాగించడం లేదని వారు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి తప్పుడు హామీలతో గద్దెనెక్కి 9 నెలలైనా హామీలు, ఒక్క పథకం అమలు చెయ్యకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఉపాధి వేతన దారులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించుకుంటే ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైసీపీ నాయకులు తమ్మిన కృష్ణ, రేవల్ల సత్తిబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, కంది దుర్గారావు, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రభాత్ కుమార్, గురాన జన, మహంతి మురళి, డబ్బాడ ఆనంద్, వెంకీ, రమణ తదితరులు ఉన్నారు.

# జగన్నాధపురం టీచర్స్ కాలనీలో రోడ్లకు శంకుస్థాపన సర్పంచ్ బొద్దల పద్మ

బొబ్బిలిరూరల్, మార్చి 27, మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో రోడ్ల అభివృద్ధి పనులకు సర్పంచ్ బొద్దల పద్మ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ, ఎంపిటిసి సభ్యులు రౌతు తిరుపతిరావు, ఓంశాంతి ప్రతినిధి రాజేశ్వరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బొద్దల సత్యనారాయణ, ఉరిటి శంకరరావు పాల్గొన్నారు. రోడ్ల అభివృద్ధితో కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌక ర్యాలు కల్పిస్తామని సర్పంచ్ , ఎంపిటిసి సభ్యులు తెలియజేశారు

# నేడు బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

రామభద్రపురం, మార్చి 27, మేజర్ న్యూస్:

మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ, ఈబీసీ కార్పోరేషన్లకు సంబంధించి రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రత్నం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఓబీఎంఎంఎస్ ఆన్లైన్ అప్లికేషన్స్, క్యాస్టు, నేటివిటీ, ఇన్కం, రేషన్కార్డు, ఆధార్కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, విద్యా అర్హత ధృవీకరణ జెరాక్సు పత్రాలు తీసుకొని 10 గంటలకు హాజరుకావాలని కోరారు.

# ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారంపై చర్యలు

## నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, మార్చి 27, మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి.సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

# మక్కువ పి హెచ్ సిలో క్షయ వ్యాధి పరీక్షలు

**మక్కువ, మార్చి 27, మేజర్ న్యూస్ :-**

మండల కేంద్రమైన మక్కువ పీహెచ్సీలో గురువారంనాడు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి అనుమానితులకు క్షయ వ్యాధి తీవ్రత తెలుకోవాటానికి ఐ సిఎంఆర్ అధ్యర్యం లో సెంట్రల్ టిబి డివిజన్ బృందం సి వై - టిబి పరీక్షలు కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని నాకు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ , టిబి సూపర్వైజర్ నరేష్ తెలిపారు . ఇందులో భాగంగా గురువారం నాడు మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో అనుమానితులకు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగినట్టు వారు తెలిపారు. క్షయ వ్యాధి పరీక్ష నిర్వహించిన 48 గంటలు తరువాత రిజల్ట్ వస్తుందని, ఈ పరీక్ష లో పాజిటివ్ వస్తే టిబి ఇన్ఫెక్షన్ రాకుండా మందులు ఇవ్వటం జరుగుతుందన్నారు .



ఈ పరీక్షలు ఎక్కువగా టిబి మందులు వాడుతున్న పేషెంట్ యొక్క కుటుంబ సభ్యులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్లకు ఈ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి వారికి టిబి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ముందు జాగ్రత్తగా ఈ హై రిస్క్ గ్రూప్ వాళ్లకు ఈ పరీక్షా చేయడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి హరికృష్ణ , టిబీ సూపర్వైజర్ నరేష్ , సిహెచ్ఓ నిర్మల తదితరులు పాల్గొనడం జరిగింది.

# బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా శామ్యూల్

**పాలకొండ, మార్చి 27, మేజర్ న్యూస్ :-**

పాలకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ అడ్వకేట్ ఉత్తరావల్లి మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బార్ ప్రెసిడెంట్ గా మురు శామ్యూల్ , వైస్ ప్రెసిడెంట్ గా అల్లు రఘురాం, సెక్రెటరీగా కె.పద్మలత, జాయింట్ సెక్రెటరీ గా దుప్పాడ ఆనందరావు, ట్రెజరర్ గా మరిచెర్ల జగన్మోహన్ రావు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాదులు సీమల కృష్ణరావు, బలగ నరసింహారావు, బొడ్డు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పురుగు మందు తాగిన యువకుడు మృతి

**సీతానగరం మార్చి 27 మేజర్ న్యూస్ :**

మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సింగారపు మహేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అధికంగా మద్యం తాగుడు కి అలవాటు పడి తన భార్య . తల్లిదండ్రులు ఎంత ఎన్నిసార్లు మద్యం మానుకోమని చెప్పిన తన మద్యం అలవాటు మానుకోలేక పోయినాడు దాంతో మరల మంగళవారం రాత్రి అతని మద్యం తాగి ఇంటికి వచ్చేసరికి తన భార్య మరియు తల్లి అడగడంతో మద్యం అలవాటు మానుకోలేక, తన వలనే కుటుంబం మొత్తం బాధపడుతున్నారని మానసికంగా వేదన చెంది ఇంట్లో తన పొలాలకు గురించి తెచ్చుకున్న పురుగులు ముందును త్రాగేసాడు. గమనించిన అమ్మ. భార్య పార్వతిపురం లో కర్షక మహర్షి హాస్పటల్ తీసుకొని వెళ్లగా అక్కడనుండి మెలిగ్గైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని ఈ సంఘటనపై మృతిడు తల్లి సింగారపు గౌరమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రాజేష్ తెలిపారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు

నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ

కారివలసలో సత్తిబాబు ఆధ్వర్యంలో సి ఆర్ టి ఎంపిక

మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పెద్ద మొత్తంలో రుణాలు



**గరుగుబిల్లి, మార్చి 27,మేజర్ న్యూస్:**

మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందే లా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) అన్నారు. మండలంలోని చిలకాం పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలో మహిళా సంఘాలకు సంబంధించి సి ఆర్ టి ఎంపికను గురువారం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ 10 మహిళా సంఘా లకు ఒక సి ఆర్ టి ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు.సి ఆర్ టి లు ద్వారా మహిళా సంఘాల సభ్యులు అభివృద్ధికి సంబంధించిన అవస రాలను గుర్తించడం జరుగుతుంద న్నారు.మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పెద్ద మొత్తంలో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రధాన పైపులైనుకు మరమ్మతులు



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి గ్రామంలోకి వస్తున్న ప్రధాన పైపులైను ఇటీవల బద్దలైన కారణంగా గ్రామంలో మంచినీటి సరఫరాను గత నాలుగు రోజుల నుంచి అందివ్వలేదు. ఈ మేరకు స్థానిక పంచాయతీ సర్పంచ్ గురువారం బద్దలైన పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంత ఆవరణలో ఉన్న ప్రధాన పైపులైనుకు పంచాయతీ సిబ్బంది బోరు మెకానిక్‌లో సహకారంతో మరమ్మతులు చేపట్టామని అన్నారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీలో ఎక్కడైనా ఎటువంటి త్రాగునీటి సమస్యలు ఎదురైన తమకు తక్షణమే సమాచారం అందించాలని అన్నారు.

# సభ్యుల క్రెడిట్ ప్లాన్ తప్పనిసరి: ఐకెపి పిడి



**పార్వతీపురం రూరల్ మార్చి 27 (మేజర్ న్యూస్):**

మహిళా సంఘాల్లో ఉన్నటువంటి ప్రతి సభ్యురాలు యొక్క క్రెడిట్ ప్లాన్ తప్పనిసరిగా తయారు చేయాలని ఇందుకోసం ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ యాప్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని డి ఆర్ డి ఏ పి డి ఎం సుధారాణి అన్నారు. మండలంలోని వెంకంపేట గ్రామంలో గల మహిళా సంఘ సభ్యులకు గురువారం మొబైల్ యాప్ యొక్క వినియోగము ఉపయోగము ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ యాప్ యొక్క పూర్తి వివ రాలను సంఘ సభ్యులు తెలుసుకుంటే సంఘం యొక్క బలోపేతం, ఆర్థిక స్థితిగతి ,బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు, బ్యాంకులకు చెల్లిస్తున్న అప్పు అన్ని విషయాలు కూడా పూర్తిగా అవగాహన ఉంటుందని అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు వెలుగు ఏపీఎం , సీసీలు ,డీపీఎల్లో దగ్గరుండి వారిలో అవగాహన కల్పించి మొబైల్ యాప్ యొక్క పనితీరును వివరించారు. రిసెప్షన్లో ఈ శిక్షణలో ఏపీఎం బలగ సన్ని బాబుతో పాటు సీసీలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం

**కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 (మేజర్ న్యూస్)**

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఆంజనేయస్వామి కోవెల వీధిలో ఉంటున్న ఒంటరి మహిళ ముగడ జయమ్మ ఇల్లు బుధవారం అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం సంఘటన జరిగిన బాధితురాలు ఇంటికి వెళ్లి బాధితురాలికి పరామర్శించి, 25 కేజీల బియ్యం మరియు నగదు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఆమె వెంట ఎమ్మార్వో ఎన్.శేఖర, నాయకులు కొండయ్య, కోలా రంజిత్ కుమార్, శ్రీరామమూర్తి నాయుడు, రాజేష్, అనిల్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతులకు అందుబాటులోనే యూరియా నిలువలు

**సీతానగరం, మార్చి 27 మేజర్ న్యూస్ :**

రబి పంటకు యూరియా నిల్వాలు మండలంలో ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ఏవో ఎస్ అవినాష్ తెలిపారు మండలంలోని నిడగల్లు రైతు భరోసా కేంద్రం వద్ద యూరియా నిల్వాలను గురువారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులకు ఈ సీజనకు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని కావాల్సినవాళ్లు రైతుబంధు తీసుకోవచ్చని గ్రామాలలోనూ రైతులకు సంబంధించి ఈ కే వై సి పూర్తి చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# డీకే పట్నంలో దాహం కేకలు

## త్రాగునీరు లేక గిరిజనుల అవస్థలు... ఎమ్మెల్యేను ఆశ్రయించిన గ్రామస్తులు







**పార్వతిపురం రూరల్, మార్చి27 (మేజర్ న్యూస్):**

మండలంలోని డీకే పట్నం పంచాయతీ ప్రజలు త్రాగేందుకు త్రాగునీరు లేక దాహం తో అల్లాడిపోతున్నారు. గ్రామంలో సుమారు 200కు పైగా కుటుంబాలు ఉన్నప్పటికీ వాటికి సరిపడా త్రాగునీరు అందక గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. వేసవికాలం సమీపిస్తుండడంతో పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారడంతో చేసేదేమీ లేక అమాయక గిరిజనులు గ్రామ కూటమి నాయకుల సహకారంతో గురువారం ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసి వారి ఆవేదనను వెల్లబుచ్చారు. వైసిపి హయాంలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకం పూర్తిగా నాయకులు దోచుకోవడానికి తప్ప ప్రజలు తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యే మండిపడ్డారు. గిరిజన యొక్క అవస్థలు విన్న ఆయన తక్షణమే స్పందించి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. డీకే పట్నంలో ఉన్నటువంటి ప్రస్తుత మంచినీటి ట్యాంకు పూర్తిస్థాయిలో ప్రజల దాహార్తిని తీర్చడం లేదని తక్షణమే కొత్త నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులకు సూచించారు .అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసేలా చూడాలని వేసవి కాలానికి ముందే ఈ పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రస్తుతం నీరు అందిస్తున్న ట్యాంకు శిథిలావస్థలో ఉందని ,మరమ్మతులు నిర్వహించి క్లోరినేషన్ చేయాలని కులాయిద్యములు కూడా కూలిపోయేటట్లు ఉందని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే చొరవతో డీకే పట్నం గిరిజనుల త్రాగునీటి సమస్య తీరుతుందో...? లేక అధికారుల నిర్లక్ష్యం తోడై వేసవిలో గిరిజనులు త్రాగునీరు కోసం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు చూడాలి. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ సాయిబాబా తో పాటు ఎంపీటీసీ లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# ఏనుగులు జోన్ పనులు ఆపాలి

**- అమ్మాదేవి కొండ పరిధిలో గల గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్.**

**ఏనుగులు జోన్ సీతానగరంలో ఆపాలని పోరాటం జరుగుతోంది చర్చించి సమస్యల పరిష్కరిస్తామన్న అధికారులు దౌర్జన్యంగా పోలీసులు సహకారంతో పనులు ప్రారంభించారు. చర్చించనా ఫలితం జరగలేదు. జనం సమీకరించి పోరాట ఉధృతం చేస్తామని ప్రజలు సిపిఎం నాయకులు నిర్ణయం నేడు కలెక్టరేట్ కు చలో ధర్నా పిలుపు**

**సీతానగరం ,మార్చి 27 మేజర్ న్యూస్:**

మండలంలో గల అమ్మాదేవి కొండ పరిధిలో అటవీ శాఖ అధికారులు ఏనుగుల జోన్ కోసం పనులు చేపడుతున్న సంగతి తెలిసినదే.. గురువారం నాడు మరల అటవీశాఖ అధికారులు, పోలీసులు సహకారంతో పార్వతీపురం సిఐ సీతానగరం ఎస్సై ఆధ్వర్యంలో రిజర్వ్ పోలీసుల్ని పోలీసులు మెహరించి పనులు యంత్రాలతో పనులు చేపడుతున్నట్లు బాధిత గ్రామాల ప్రజలు సిపిఎం పార్టీ నాయకులకు సమాచారం మేరకు నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పనులు జరుగుతున్న చోటకి వెళ్ళగా ప్రజలను పనుల వద్దకు రాకుండా మూడు చోట్ల పోలీసులు మొహరించి, అప్పయ్యపేట తామర కండి ప్రజలను తామర కండి రేవువద్ద, రెడ్డి ఈశ్వరరావు, రామారావు ను మరియు రేపటి వలస, తాన సీతారాంపురం, చిన్న రాయుడు పేట, గుచ్చిమి ప్రాంతాల నుండి మూడడ్ల కృష్ణమూర్తి, రెడ్డి వేణు, గవర వెంకటరమణ తో వచ్చిన ప్రజలను రేపటి వలస లో గల పామాయిల్ తోట వద్ద అడ్డుకున్నారు. ఇది సరైనది కాదు సిపిఎం నాయకులు తెలపడంతో రెండు చోట్ల ఉన్న వారిని ఒక దగ్గరికి తెచ్చి చర్చించారు.గిరిజనులు దళితులకు సాగు చేస్తున్న భూములకు రక్షణ కల్పించాలని ఆర్ఓ ఎఫ్ ఆర్ మరియు 50సం.డి పట్టా, లీజు పట్టాలు కలిగిన సాగు భూములకు చెట్లకునష్టపరిహారం ఇప్పించి బాధితులకు న్యాయం చేయాలని తగు న్యాయం జరిగే వరకు పనులు చేపట్టవద్దని సిపిఎం నాయకులు తెలిపాం అధికారులు మొండిగా వ్యవహరిస్తే ఎటువంటి అరెస్టులు కేసులకు భయపడి వెనక్కి తగ్గేది లేదని, బాధితులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని అంతవరకు పనులు చేపట్ట వద్దని, 28న కలెక్టరేట్ వద్ద జరుగు నిరసనలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, జోన్ ఆపి గిరిజనులు నష్టపరిహారం కోసం చర్యలు చేపట్టాలి తదుపరి కార్యాచరణ తెలియజేస్తామని నాయకులు, ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మూడడ్ల కృష్ణమూర్తి, జిల్లా కమిటీ నాయకులు రెడ్డి వేణు, మండల నాయకులు రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ, రేపటి వలస గ్రామం జన్ని శ్రీధర్, తౌడన్న దొర, చిన్న రాయుడుపేట గ్రామం దినేష్, తవుడు,సింహాచలం, సీతారాంపురం అప్పారావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# పెత్తందారులు దౌర్జన్యం దళితులకు శాపం

**కెవిపిఎస్ జిల్లా నాయకులు, వై మన్మధరావు**

**పార్వతిపురం మార్చి 27 మేజర్ న్యూస్ :**



సీతానగరం మండలం రంగంపేట పంచాయతీ అనంత రాయుడుపేట గ్రామంలో పెత్తందారులు దౌర్జన్యం దళితులు ఇంటిదగ్గర చనిపోయిన వారిని పాతిన సంఘటనపై పార్వతిపురం మన్యం జిల్లా రెవెన్యూ అధికారి హేమలత గారికి సూపరిండెండెంట్ కార్యాలయం వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సంఘటనపై కెవిపిఎస్ జిల్లా నాయకులు, వై మన్మధరావు మాట్లాడుతూపోల తిరుపతి రావు, దాలినాయుడు, అప్పలనాయుడు తల్లి బుధవారం నాడు మరణించడం జరిగింది స్మశానములో కాకుండా దళితుపేట ఆనుకొని ఉన్న ఖాళీ కళ్ళము జాగాలు దళితిపేటకు ఆనుకొని ఖననం చేశారు దళితులు పెత్తందారులు కాళ్లు పట్టుకొని చిన్న పిల్లలు ఆడవాళ్లు జనావాసాల్లో మృతి దేహాన్ని పాతవద్దని చెప్పినప్పటికీ వినలేదు పైగా సీతానగరం పోలీస్ అధికారి ఎస్ఐ సమక్షంలో ఇంత జరిగినా పెత్తందారులను ఏమీ అనకపోవడం పైగా దళితులనే సముదాయించడం ఎంతవరకు న్యాయమని అన్నారు ఊరికి దూరంగా స్మశానాలు ఉన్నప్పుడు జనావాసాల మధ్య చనిపోయిన వారిని పాతి పట్టడం సభవు కాదని కావున అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు అనంతరం ఇచ్చారు కార్యక్రమంలో ఆర్ తిరుపతి, సింహాచలం, రాము, గౌరు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు, సన్మార్గానికి మారుపేరు రంజాన్

**ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వెల్లడి**

**పార్వతీపురం,మార్చి 27, మేజర్ న్యూస్ :**

క్రమశిక్షణకు, సన్మార్గానికి మారుపేరు పవిత్ర రంజాన్ మాసమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మాసంలో ముస్లింలు ఆధ్యాత్మికంగా మరింతగా లగ్నమై ఉంటారని, దైవానికి దగ్గర కావడమే కాకుండా దాతృత్వం, కరుణ, సహనం వంటి మంచి లక్షణాలను పెంపొందించుకుంటారని కొనియాడారు. ముఖ్యంగా పేదలకు సహాయం చేయడం వంటి మంచి పనులను చేయాలని భావిస్తారని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలకు ప్రతీకని అన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం, సంప్రదాయం, ఆచారాలను స్వేచ్ఛగా చేసుకోవచ్చని గుర్తుచేశారు. పవిత్ర రంజాన్ మాసం ఎంతో ఆధ్యాత్మిక చింతనతో దైవానుగ్రహం పొందే మాసమని తెలిపారు. అల్లాహ్ పట్ల ఎంతో భక్తి శ్రద్ధలు, క్రమశిక్షణతో రంజాన్ మాసాన్ని ముస్లింలు పాటిస్తారని కలెక్టర్ గుర్తుచేశారు. రంజాన్ మాసాన్ని కేవలం ముస్లింలే కాదు అందరూ గౌరవిస్తారని, సోదర భావంతో మెలిగే ఈ పవిత్ర రంజాన్ కార్యక్రమంలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.